తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

30 ఏళ్ల ప్రస్థానం వార్త వార్షికోత్సవం 1996 - 2026

ఫిట్ ఇండియా స్ఫూర్తితో ...

# ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజూ యోగా

-తిరుపతిలో బిజెపి చీఫ్ మాధవ్




తిరుపతి,ఆగస్టు 28ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన ఫిట్ ఇండియా కార్యక్రమం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజూ యోగా, వాకింగ్ వంటి వ్యాయామాలను జీవితంలో భాగం చేసుకోవాలని బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ సూచించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తిరుపతిలో పార్టీ నాయకులతో కలసి వాకింగ్ చేస్తూ పలు అంశాలపై ఆయన చర్చించారు. కూటమి ప్రభుత్వ పాలన, పార్టీ బలోపేతం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై జిల్లా నాయకులతో అభిప్రాయాలు పంచుకున్నారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని ఎస్వీయూ, వేదిక్ యూనివర్సిటీ ప్రాంగణాల్లో బిజెపి నాయకులతో కలిసి మాధవ్ మార్నింగ్ వాక్ చేశారు. సరస్వతి నిలయాలైన ఎస్వీ యూనివర్సిటీ, వేదిక్ యూనివర్సిటీల్లో పార్టీ సహచరులతో కలిసి వాకింగ్ చేయడం మధురానుభూతిని మిగిల్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జల్లి మధుసూదన్, సీనియర్ నాయకులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, నాగోతు హరినాయుడు, వరప్రసాద్, నరేష్, లోక ప్రభాకర్ నాయుడు, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా నాయకులు పివిఎన్ మాధవ్‌కి రాఖీలు కట్టి, సోదరభావానికి ప్రతీకగా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

గెలుపే లక్ష్యంగా స్థానిక సంస్థల...

# ఎన్నికల్లో కార్యాచరణ

- జిల్లా తెలుగుదేశం పార్టీ సమావేశంలో అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి



జిల్లా పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా దేశం అధ్యక్షులు

చిత్తూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త: తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసి అమలు చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి అధ్యక్షతన జిల్లా తెలుగుదేశం పార్టీ సమావేశం జరిగింది. ప్రతి నెల నాల్గవ బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహించాల్సి వుండగా ఈ నెల మాజీ కార్పొరేటర్ వసంత్‌కుమార్ మృతి కారణంతో శుక్రవారం నిర్వహించారు. సమావేశం ప్రారంభంలో జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగరెడ్డి తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ సిఎం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే కార్పొరేటర్ చెరుకూరి వసంత్‌కుమార్ అకాల మృతిపట్ల సమావేశం తీవ్ర సంతాపం వ్యక్తం చేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు ఒక నిముషం మౌనం పాటించారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి మాట్లాడుతూ గతంలో అధికారంలో వున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీలు, ఎస్సీలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసి జైలుకు పంపిన పరిస్థితులను చూశామని, అయితే తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయం పాటిస్తూ బీసీలకు ఎమ్మెల్సీ స్థానం కేటాయించి శాసన మండలికి పంపిందన్నారు. వైఎస్ఆర్‌సిపికి, తెలుగుదేశం పార్టీకి మధ్య వున్న తేడా ఇదే అన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 24 శాతం వున్న రిజర్వేషన్లను 34 శాతంకు పెంచడంపై సిఎం చంద్రబాబు నాయుడుకు సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొని ప్రజల్లోకి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తీసుకెళ్ళాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే పలు నియోజకవర్గాల్లో స్థానికంగా నెలకొన్న సమస్యలపై సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. ఈ సమస్యలను సంబంధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్ళి వారిని సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలకు పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్, ఇతర మున్సిపాల్టీలు, స్థానిక సంస్థల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు, పార్లమెంటు కమిటీ సభ్యులు రామచంద్రనాయుడు, నరసింహులు నాయుడు, బత్తిగౌడు, లతా బాబునాయుడు, శశికర్‌బాబు, ధరణిప్రకాష్, అక్తర్‌భాషా, వి.జయలక్ష్మీ, పద్మమ్మ, చెంగలరాయరెడ్డి, మునీర్‌భాషా, పరందామయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు, అధికారులు

# సమన్వయంతో పనిచేయాలి : సీఎం




జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 28 ప్రభాతవార్త:.. స్వర్ణాంధ్ర విజన్‌ను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయడంలో నియోజకవర్గ స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు పాత్ర కీలకమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని 1వ బ్లాక్‌లో గల ముఖ్యమంత్రి సమావేశ మందిరం నుండి రాష్ట్రంలోని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లు మరియు ఇతర అధికారులతో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటు ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా నియోజక వర్గాల వారీగా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు, పి4, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పురోగతిని వర్చువల్‌గా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ హాజరు కాగా, జిల్లా కలెక్టరేట్ నుండి జె సి ఆర్. గోవింద రావు, డిఆర్ఓ జి. నరసింహులు, సిపిఓ, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్‌ను క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయడంలో నియోజకవర్గ స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గత ఒక సంవత్సర కాలంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతి మరియు విజయాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలతో మరియు నియోజకవర్గ విజన్ యూనిట్ల సభ్యులతో పరస్పరం చర్చించి, వివిధ నియోజకవర్గ విజన్ యూనిట్లు అమలు చేసిన ఉత్తమ విధానాలు వినూత్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాల సాధనకు ఎమ్మెల్యేలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోవు రోజులలో ప్రతి మూడు మాసములకు ఒక్కసారి సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, నియోజక వర్గాల అభివృద్ధిలో మరింత మెరుగైన పనితీరును కనబరచాలని, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, నాలెడ్జ్ పార్ట్నర్‌లు, యంగ్ ప్రొఫెషనల్స్ మరియు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి నియోజకవర్గం అభివృద్ధి మరియు పనితీరులో ముందంజలో నిలిచే విధంగా పోటీతత్వ స్ఫూర్తితో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.

## సూళ్లూరుపేటలో పార్టీని బలోపేతం చేయండి : మంత్రి కందుల



మంత్రిని సన్మానిస్తున్న జనసేన నాయకులు

సూళ్లూరుపేటఆగస్టు 28 ప్రభాతవార్త: సూళ్లూరుపేట నియోజకవర్గంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు పార్టీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర సినీఫోటోగ్రఫీ, కర్ణాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం సూళ్లూరుపేటకు వచ్చిన ఆయన జనసేన పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించేందుకు ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరువయ్యేలా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు.స్థానిక సమస్యలపై నిత్యం ప్రజలతో మమేకమై పోరాటం చేస్తే పార్టీ బలోపేతం అయ్యేందుకు మార్గం సుగమమవు తుందని మంత్రి తెలిపారు.కూటమి నాయకులందరితో కలిసిమెలిసి పనిచేసే మంచి ఫలితాలను తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మా భాష ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన నక్క హరిబాబు, ఆవుల దాస్, కోటి యాదవ్, వల్లూరు రాజా,ఏం బేటి ప్రవీణ్,జనార్ధన్, మధుసూదన్, దయాకర్, మూర్తి, ఢిల్లీ, పద్మజ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంచుతాం!

-యాదవ భవనంలో శాస్త్రోక్తంగా పూజలు




యాదవ భవనంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

తిరుపతి,ఆగస్టు 28ప్రభాతవార్త: ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోవాసుదేవ యాదవ్ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న యాదవ భవనంలో శ్రావణ పౌర్ణమిన శుక్రవారం ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీలక తీతంగా కార్యాలయంలో వేదోక్త కార్యక్రమాలు, గోపూజ హోమాలు చేశారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ గొల్ల ఉమా నరసింహ యాదవ్, తిరుపతి నగర మాజీ మేయర్ డాక్టర్ శిరీష, డాక్టర్ మునిశేఖర్ దంపతులు, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మాజీ రీజినల్ డైరెక్టర్ వి. పుష్పావతి యాదవ్, టిటిడి విశ్రాంత ఉద్యోగనాయకుడు రామచంద్ర యాదవ్ దంపతులు,వాసుదేవా యాదవ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు వి.గంగరాజు యాదవ్, సలహాదారులు కామాటి వరదరాజులు, బుసగాని లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి హేమంత్ కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు ఉల్లిపాయల ముని మేఘనాథం యాదవ్, కట్టా జయరామ్ యాదవ్,సంయుక్త కార్యదర్శి చింత భరణి యాదవ్ ,కార్యనిర్వాహక కార్యదర్శి జల్లి తులసి యాదవ్,డాక్టర్ కారని మునుస్వామి యాదవ్ కుమారుడు డాక్టర్ హనీష్ చింత యాదవ్ రమణ యాదవ్, ఎల్ఐసి కృష్ణ యాదవ్, కార్యవర్గ సభ్యులు పూల శ్రీనివాస యాదవ్, తేల నాగరాజ్ యాదవ్ , దంపూరి భాస్కర్ యాదవ్ దంపతులు, అఖిల భారత యాదవ మహాసభ యూత్ లీడర్ శంకర్ యాదవ్, కృష్ణ యాదవ్, ఇంజన్ గిరి యాదవ్, కుడితి సుబ్రహ్మణ్యం యాదవ్ పాల్గొన్నారు. ఈ ప్రాంగణాన్ని ప్రజలందరికీ అన్ని కార్యక్రమాలకు అందుబాటులో ఉంచి ప్రజలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. త్వరలో కాశీ నుండి కన్యా కుమారి దాకా వచ్చే యాదవులందరికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

ఓపెన్ డ్రింకింగ్, కోడి పందేల ప్రాంతాలపై...

## డ్రోన్ కెమెరాలతో నిఘా

రైల్వే కోడూరు అర్బన్, ఆగస్టు 28 ప్రభాతవార్త : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, కోడి పందేలు నిర్వహించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు రైల్వే కోడూరు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా గతంలో బహిరంగంగా మద్యం సేవించే ప్రదేశాలు, కోడి పందేలు నిర్వహించే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, గుంపులుగా చేరడం, అక్రమ మద్యం సేవించడం, కోడి పందేల నిర్వహణ వంటి కార్య కలాపాలను డ్రోన్ ద్వారా పర్యవేక్షిస్తున్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, కోడి పందేలు నిర్వహించడం లేదా వాటికి సహకరించడం చట్టపరంగా నేరమని పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు కూడా ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని పోలీసులు కోరారు.

ప్రపంచ దేశాల్లో భారత్‌ను...

# అగ్రరాజ్యంగా నిలపడమే ప్రధాని లక్ష్యం

-రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివీఎన్ మాదవ్



మహాసంకల్ప సిద్ధి యాగ కరపత్రికను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు

పుత్తూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త : ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రదేశంగా నిలపడమే లక్ష్యంగా ప్రధానమమంత్రి నరేంద్రమోడీ కృషి చేస్తున్నారని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివీఎన్ మాదవ్ గుర్తు చేశారు. శుక్రవారం పుత్తూరు సమీపం నారాయణవనం మండల పరిధిలోని సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో భారత విశ్వగురు సంకల్ప సిద్ది మహాయాగ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదవ్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోదీజీ ఆహర్నిశలు తపనతో దేశాభివృద్ధికి కృషి చేస్తూ ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్ర స్థానంలో నిలపడంతో పాటు యువతకు చదువుతో పాటు నైపుణ్యం అవసరమని స్కిల్ ఇండియా ద్వారా లక్షలాధి మంది విద్యార్థులకు నైపుణాన్ని అందించి ఉద్యోగాలు అందిస్తున్నట్టు చెప్పారు. అటువంటి ప్రధాని నరేంద్రమోడీకి ఆయురోగ్యాలతో పాటు దేశానికి మరింత సేవ చేసే మహాభాగ్యాన్ని ప్రసాదించాలన్నారు. విశ్వ గురుత్వ స్థానాన్ని పున:ప్రతిష్ట చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జాతి, మత, కుల, ప్రాంత, లింగ వివక్ష భేదాప్రాయం లేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ అనే నినాదంతో ఈ దేశ ప్రజలందరిని ఏకీకృతం చేస్తూ విశ్వగురు స్థానం వైపు దేశాన్ని నడిపిస్తున్న తరుణంలో ఈ మహాసంకల్ప సిద్ది యాగాన్ని సిద్దార్ధ కళాశాల ఆవరణలో తొమ్మిది రోజుల పాటు కొండూరు అశోకరాజు దంపతులు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం సిద్దార్ద ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ అడాక్టర్ కొందూరు అశోకరాజు మాట్లాడుతూ భారత పౌరులుగా భారత ప్రధాన నరేంద్రమోడీకి ఆయురోగ్యాలు, ఐశ్వర్యంతో పాటు వికసిత్ భారత్ 2047, భారతదేశ విశ్వగురు సంకల్ప సిద్ది మహాయాగం అనే పవిత్ర యాగమును సెప్టెంబర్ 14వతేది నుంచి 23 వరకు, అలాగే నవాహ్నిక దీక్షగా తొమ్మిదిరోజుల పాటు 115 హోమగుండాలలో 225మంది సుప్రసిద్ద వేద, ఆగమ పండితులతో నిర్వహించే కార్యక్రమానికి విద్యార్థులు, తల్లితండ్రులు, అధ్యాపకులు మరియు వారి కుటుంబసభ్యులు అందరు పాల్గొని ఆ దేవదేవుని ఆశీర్వాదాలు పొందాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమం జరిగింది. అనంతరం మహాసిద్ది యాగ ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ కొండూరు అశోకరాజు, కోలా ఆనందకుమార్, జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు, ప్రిన్సిపాల్స్ రమేష్‌కుమార్, జనార్ధన్‌రాజు, హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవిందనామస్మరణలతో మాదిరి గరుడసేవ



తిరుమల,ఆగస్టు 28ప్రభాతవార్తప్రతినిధి: రానున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ముందు శ్రావణపౌర్ణమిన శుక్రవారం రాత్రి జరిగిన మాదిరి గరుడసేవ విజయవంతమైంది. ప్రతిఏడాది బ్రహ్మోత్సవాలకు ముందు పౌర్ణమిరోజు మాదిర గరుడసేవ బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుమలలో శాస్త్రోక్తంగా నిర్వహించడం జరుగుతుంది. పున్నమివెలుగుల్లో శుక్రవారం రాత్రి మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

## ప్రతిభకు వైకల్యం అడ్డు కాదు : కలెక్టర్

చిత్తూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త: సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి వైకల్యం అడ్డుకాదని, పట్టుదలతో కృషి చేస్తే నిర్ధేశించుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చునని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశభవనంలో శుక్రవారం జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో 59 మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటర్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ ఎడి వినోద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో విభిన్న ప్రతిభావంతులు ఏ విషయంలో ఎవరికి తక్కువ కాదని, వీరిలో ఆత్మవిశ్వాసంను పెంచడానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తోందని వీటిని సద్వినియోగం చేసుకొని ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి వ్యక్తిలో ఒక ప్రత్యేక నైపుణ్యం వుంటుందని, విభిన్న ప్రతిభావంతుల్లో ఎంతోమంది నైపుణ్యం వున్న వారు వున్నారని, వీరిని ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో లక్ష్యాలను సాధించాలన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా విభిన్న ప్రతిభావంతులకు ట్రైసైకిళ్ళు, వినికిడి యంత్రాలు, వీల్ ఛైర్స్ వంటి పరికరాలను అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పెన్షన్‌ను అందిస్తోందని, వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం కొత్త పథకంను ప్రకటించిందన్నారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అండగా వుందనడానికి నేడు నిర్వహించిన వాహనాల పంపిణీ కార్యక్రమం ఒక ఉదాహరణ అన్నారు.. ఇది వరకే కలెక్టర్ సుమిత్‌కుమార్ పివికెఎన్ డిగ్రీ కళాశాలలో 4 వేల మంది దివ్యాంగులకు వివిధ రకాల సహాయ పరికరాలను అందించారని, చెవిటి వారికి వినికిడి యంత్రాలు, కాళ్ళు లేని వారికి కృత్రిమ కాళ్ళు, నడకకు అవసరమైన స్టిక్స్ తదితరాలను అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 59 మంది దివ్యాంగులకు రూ.1.20 లక్షలు విలువైన ఒకొక్క వాహనంను కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలతలు అందజేశారు. అలాగే మూడు నెలల క్రితం ఎఎల్ఐఎంసిఓ క్యాంపు నిర్వహించి దాదాపు 5,300 మంది దివ్యాంగులకు గుర్తించడం జరిగిందని, వీరికి సుమారు రూ.6 కోట్లు విలువైన వివిధ రకాల సహాయ పరికరాలను ఉచితంగా అందించే కార్యక్రమంను సెప్టెంబర్ మొదటి వారంలో నిర్వహించనున్నట్లు దివ్యాంగులశాఖ ఎడి వినోద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, వికలాంగుల సంక్షేమసంఘ ఛైర్మన్ నారాయణస్వామి, పెద్ద ఎత్తున దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌కు... తొలి అడుగులు!

-అదనంగా మరో ముగ్గురు డిసిపిలు -ఇద్దరు నాన్‌కేడర్ ఎస్పీలు

ప్రభాతవార్తప్రతినిధి-తిరుపతి:




తిరుపతి జిల్లాలో పోలీస్‌కమిషనరేట్ ఏర్పాటుకు తొలి అడుగులు పడింది. ప్రస్తుతం ఐపిఎస్ అధికారి కేడర్‌లో ఎస్పీ హోదా పరిపాలన సాగుతోంది. కమిషనరేట్‌కు ప్రతిపాదనలు సిద్ధమవడంతో డిప్యూటీ కమిషనర్స్ ఆఫ్ పోలీస్ హోదాలో ఐపిఎస్ అధికారులు రానున్నారు. వారికి సహాయకులుగా ఇద్దరు నాన్‌కేడర్ ఎస్పీలు డిసిపి పోస్టులు భర్తీచేయనున్నారు. ఈ మేరకు అవసరమైన పోస్టులు, అర్హతల జాబితా సిద్ధంచేయాలని డిజిపి హరీష్‌కుమార్ గుప్త నుండి అందిన ఆదేశాలతో కర్నూలు రేంజి డిఐజి అన్బురాజన్ తాజాగా శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. తిరుపతి పోలీస్ కమిషనరేట్ కానుండటంతో ముగ్గురు డిసిపిలై, ఇద్దరు నాన్‌కేడర్ డిసిపి పోస్టులు రానున్నాయి. త్వరలో పోలీస్ కమిషనరేట్ దిశగా పోలీస్‌పాలన మార్పుకానుంది. నివేదికలు, ప్రతిపాదనలతో కూడిన వివరాలను పంపాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుకు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తిరుపతిని పోలీస్ కమిషనరేట్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి ఇటీవల ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. కొత్త కమిషనరేట్‌గా మార్చాలని ప్రాథమిక ప్రక్రియలో పేర్కొంది. తిరుపతి జిల్లాలో ప్రధానంగా తిరుమల శ్రీవారి ఆలయం, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీనివాస మంగాపురం కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీకాళహస్తి కాళహస్తీశ్వరస్వామి ఆలయం, నాగలాపురం వేద నారాయణ స్వామి ఆలయం, పెద్దపారిశ్రామిక వాడ సత్యవేడు నియోజక వర్గంలోని శ్రీసిటీ ఉండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. తిరుపతి తిరుమలకు ప్రతిరోజూ లక్షమంది వరకు యాత్రికులు వస్తుండటం, ముఖ్యంగా కేంద్ర,రాష్ట్ర మంత్రులు, న్యాయాధికారులు, ప్రముఖులు, విదేశాల నుండి ప్రముఖులు పర్యటిస్తుండటంతో వారికి భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు అదనపు పోలీస్ బలగాలు అవసరం ఉంది. తిరుపతి జిల్లా ఏర్పాటైన తరువాత పెరిగిన విస్తీర్ణం, కొత్తగా ఏర్పాటైన సబ్ డివిజన్లు, పోలీస్ సర్కిళ్ళతో పరిపాలన మరింత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో తిరుపతి నగరం జనాభా అనూహ్యంగా పెరిగింది. జనాభా 6లక్షల వరకు చేరగా ఓటర్లు 3లక్షలమంది ఉన్నారు. ఇదేగాక తిరుపతి నగరపాలకసంస్థ గ్రేటర్‌గా రూపు దిద్దుకోనున్న తరుణంలో పరిసరాల్లోని గ్రామాలు, కాలనీలు, పంచాయతీలు తిరుపతి గ్రేటర్ కార్పొరేషన్ క్రిందకు చేరనున్నాయి. దీంతో జనాభా కూడా మరింతగా అధికం కానుంది. కార్యాచరణ, ప్రతిపాదనలు, నూతన సబ్‌డివిజన్లు, నగరంలో ట్రాఫిక్, క్రైమ్, శాంతిభద్రతల విభాగాలకు ఎస్పీలు(డిసిపిలు) రానున్నారు. కమిషనరేట్‌కు ఐజి హోదాలో పోలీస్ కమిషనర్ నియామకం కానున్నారు. ఆయన నేతృత్వంలో ముగ్గురు ఎస్పీలు, అదనపు ఎస్పీలు (ఎసిపిలు, డిసిపిలు)గా మారనున్నారు. తిరుపతి అంతర్జాతీయ స్థాయి పుణ్యక్షేత్రం కావడం, పర్యాటకుల రద్దీ పెరగడం, పెరుగుతున్న నేరాల నియంత్రణకు నగర స్థాయి పోలీసు వ్యవస్థ అవసరమని ప్రభుత్వం భావించింది. కొత్తగా పాకాల, పూతలపట్టు వరకు కమిషనరేట్ క్రిందకు వచ్చే సూచనలు ఉన్నాయి.

## అపోలో ఆధ్వర్యంలో నేత్రదాన అవగాహన ర్యాలీ




**చిత్తూరుహెల్త్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
జాతీయ నేత్రదాన పక్షోత్సవం పురస్కరించుకుని అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ రంగనాథం బిజి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో గత ఏడాది నవంబర్‌లో కార్నియా రిట్రీవల్ సెంటర్‌ను ప్రారంభించామని, ఎల్విప్రసాద్ ఐ ఆసుపత్రి సహకారంతో ఈ సెంటర్ 24 గంటలు సేవలు అందిస్తోందన్నారు. అలాగే ఆసుపత్రిలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పిస్తున్నామని, వయస్సుతో సంబంధం లేకుండా ఆరోగ్యకరమైన కళ్ళను దానం చేయవచ్చునని వివరించారు. ఇప్పటి వరకు 125 మంది నేత్రదానం చేసినట్లు తెలిపారు. సేకరించిన కళ్ళను అత్యాధునిక సాంకేతికతతో భద్రపరచి పంపిస్తున్నామన్నారు. ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరి నుండి ఐదుగురి వరకు చూపు ఇవ్వవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిసిబి స్టేట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.సునీల్‌కమార్ నాయక్, జిహెచ్‌హెచ్ ఎఓ రామగోపాల్‌రెడ్డి, ఎఐఎంఎస్ఆర్ ఆప్తాల్మాలజీ విభాగాధిపతి డాక్టర్ కుమార్ అమృత్, అధ్యాపకులు, వైద్యులు, అపోలో నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఇప్పటికే రెండు ఏనుగులు... మరొకటి చేరింది

**– మిట్టపల్లి బీట్‌లో జంట ఏనుగులు – దెయ్యాలవ ంకలో ఒంటరి ఏనుగు**

**కుప్పం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
మండలంలో ఇప్పటికే జంట ఏనుగులు సంచరిస్తుండగా మరో ఏనుగు సైతం ప్రవేశించింది. రామకుప్పం మండలం నుంచి వచ్చిన జంట ఏనుగులు మిట్టపల్లి బీట్ పరిధిలోని అటవీ ప్రాంతంలో తిష్ట వేశాయి. వీటికి తోడు రామకుప్పం మండలంలోని 89 పెద్దూరు అటవీ ప్రాంతం నుంచి మరో ఒంటరి ఏనుగు కుప్పం మండలంలోని కంగుంది అటవీ ప్రాంతం మీదుగా నూలుకుంట సమీపంలోని దెయ్యాల వంక అటవీ ప్రాంతంకు చేరింది. ఈ ఏనుగులను దారి మళ్లించేందుకు అటవీ అధికారులు డ్రైవ్ చేపడుతున్నా ఫలితం లేకుండా పోతోంది. కుప్పం నుంచి రామకుప్పం వైపు వెళ్లిన జంట ఏనుగులు మరలా కుప్పం మండలంలోనే తిష్ట వేయడం, మరో ఒంటరి ఏనుగు సైతం రావడంతో అటవీ అధికారులు, సిబ్బందికి తిప్పలు తప్పడం లేదు. మరో పక్క అటవీ సరిహద్దు గ్రామాల రైతులు, ప్రజలు సైతం ఏ క్షణాన ఏనుగులు ఏమూలానుంచి వస్తాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ అధికారులు ఏనుగులను తమిళనాడుకు తరిమేయాలని రైతులు కోరుతున్నారు.

## నేడు,రేపు పోలింగ్ కేంద్రాల్లో క్యాంప్‌లు

**– తహశీల్దార్ ప్రకాష్‌బాబు**



**శాంతిపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
ఎన్నికల కమీషన్, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 29,30 తేదీల్లో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహిస్తామని తహశీల్దార్ ప్రకాష్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన రాళ్లబూదుగూరు పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఓటర్ల జాబితా సవరణలపై బిఎల్‌ఒలకు తగు సూచనలు ఇచ్చారు. నూతన ఓటర్లకు ఫారం 6, అభ్యంతరాలకు ఫారం 7, మార్పులు, చేర్పులకు ఫారం 8అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక బిఎల్‌ఎలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తకు ఐదు లక్షల ప్రమాద బీమా అందజేత

**–టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి**



**రైల్వే కోడూరు రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త :**
రైల్వే కోడూర్ మండలంలోని శెట్టిగుంట గ్రామానికి చెందిన ముద్దపోలు వెంకటయ్య ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం టిడిపి కార్యకర్త కుటుంబానికి ఐదు లక్షల ప్రమాద బీమా అందజేస్తున్నామని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో రైల్వే కోడూరు మండలంలోని టిడిపి కార్యాలయము నందు ప్రమాద బీమా చెక్కును వెంకటయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం సేవలందించిన ప్రతి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ప్రమాద బీమా వంటి సంక్షేమ కార్యక్రమాలు కార్యకర్తల కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. వెంకటయ్య కుటుంబం ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పార్టీ తరఫున అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నీలకంతయ్య శెట్టిగుంట సర్పంచ్ శేఖర్ రాజు, శ్రీధర్ రెడ్డి, ఆకేపాటి సుకుమార్ రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు కొప్పరపు నరసింహులు, అరవింద్, పందేటి వెంకట్రామరాజు, కంచిరాజు రామరాజు, తిరుపతి శేఖర్, మద్దిన గిరి, ముంతాజ్ మహితాజ్ బేగం, చెనరాజుపోడు సుంకేసుల రెడ్డి బాబు, రాఘవ రాజపురం శివారెడ్డి తోపాటు కోడూరు నియోజకవర్గానికి చెందిన టిడిపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో... రాఖీ పౌర్ణమి వేడుకలు



**చిట్వేలి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
రాఖీ పౌర్ణమి సందర్భంగా పర్యావరణ హిత రాఖీ వేడుకలను స్థానిక ఉన్నత పాఠశాల నందు శుక్రవారం హెచ్‌ఎం దుర్గరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. నేషనల్ గ్రీన్ కోర్ తిరుపతి డివిజన్ క్లస్టర్ కోఆర్డినేటర్ శివ నారాయణ గౌడ్ సీనియర్ సైన్స్ ఫ్యాకల్టీ సోఫియా మరియు సైన్స్ ఉపాధ్యాయులు కళావతి, సుహాసిని, లతా లు వివిధ రకాలైన చిరుధాన్యాల గింజలతో పర్యావరణహిత రాఖీలను విద్యార్థులతో తయారు చేపించారు. ఈ రాఖీలతో పాఠశాలలో వేడుక నిర్వహించి, పాఠశాలలోని పురాతన వృక్షానికి విద్యార్థులు రాఖి కట్టి వేడుకను జరుపుకున్నారు. తదనంతరం ఆవు పేడ, బంకమన్నుతో వేప మరియు ఇతర వృక్షాల గింజలతో ప్రత్యేకమైన సీడ్ బాల్స్‌ని విద్యార్థులు తయారు చేశారు. శివ నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి పర్యావరణహితమైన రాఖీలను దేశవ్యాప్తంగా నేషనల్ గ్రీన్ కోర్ సంస్థ ఏటా నిర్వహిస్తోందని దీనివల్ల విద్యార్థులలో ప్రకృతిని, పర్యావరణాన్ని ప్రేమించడం మరియు జీవవైవిధ్యాన్ని సంరక్షించడం వంటి జీవన నైపుణ్యాలు భావితరాలకు అందించడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథం, శ్రీనివాసులు, సుభాష్ చంద్రబోస్, విజయలక్ష్మి, నవీన్, ప్రవీణ్, రమణ, సునీత, సుహాసిని,సుజాత,గీత, మధు, రమాదేవి,లక్ష్మి ఈశ్వర్ రాజు, చెన్నయ్య, పెంచలయ్య, చంద్రశేఖర్, వెంకటేష్ మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారంకే జనబాట

**– రెస్కో ఎండి సోమశేఖర్**



**శాంతిపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
విద్యుత్ సమస్యల పరిషా ్కరంకే కరెంటోళ్ల జనబాట కార్యక్రమం చేపడుతున్నట్లు రెస్కో ఎండి సోమశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం బెండనకుప్పం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో రెస్కో ఎండి మాట్లాడారు. విద్యుత్ సరఫరా, విద్యుత్ బిల్లులు, మీటర్లు, ఇతర విద్యుత్ సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్యలు, ఫిర్యాదులకు వినియోగదారులు 1912టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్లు అనసూయ, చలపతి, బసవరాజు, డిఇ హిమ్మత్ సాగర్, ఎఇఇ గోపి, ఎఇ మునిరత్నం, యూనిట్ ఇన్‌చార్జ్ లోకేష్, నవీన్ పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో సాగునీటి ప్రాజెక్టులు విధ్వంసం

**– మాజీ ఎమ్మెల్సీ గౌనివారి**

**శాంతిపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



ఐదేళ్ల వైకాపా పాలనలో సాగునీటి ప్రాజెక్టులను మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విధ ్వంసం చేశారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ప్రకటనలో పేర్కొన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు లేదా రాష్ట్రంలో సాగునీటి నిర్వహణకు ఫలానా చేశామని జగన్ చెప్పలేకపోతున్నారన్నారు. సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదన్నారు. పోలవరంను పట్టించుకోక వెలిగొండ, రాయలసీమ ప్రాజెక్టులను పండబెట్టిన జగన్ ఇప్పుడు నీతులు చెబితే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కూటమి ప్రభుత్వంలో 27వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశారన్నారు. రాయలసీమలోనే 13,500కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు 90శాతం పూర్తి చేశామన్నారు. 2027మార్చికి నీటిని అందించనున్నట్లు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు. రాయలసీమ ద్రోహి జగన్ అని ఆయన ప్రాజెక్టులపై విషం కక్కడం సబబు కాదన్నారు.

## ఎయిర్‌పోర్టు రైతులకు ఎకరాకు12.44లక్షలు



**రామకుప్పం, ఆగస్టు 28ప్రభాతవార్త:**
రామకుప్పం, శాంతిపురం మండలాల్లో నిర్మాణం కానున్న ఎయిర్‌పోర్టుకు సంబంధించి భూములు కోల్పోయే రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ 12.44లక్షల పరిహారం చెల్లించనుందని కడ ఎపిడి శ్రీనివాసులు రాజు, తహశీల్దార్ కౌలేష్ పేర్కొన్నారు. శుక్రవారం అధికారులు ఎయిర్‌పోర్టు ప్రాంత రైతులతో సమావేశం జరిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్ర మంత్రివర్గం ఎకరాకు 12.44లక్షల పరిహారంకు ఆమోదం తెలిపిందన్నారు. ఇది ప్రత్యేక సందర్భంలో కుప్పం రైతుల కోసం తీసుకున్న నిర్ణయం అన్నారు. డిఫారం పట్టాలు లేకున్నా చాలాకాలంగా రైతులు భూములు సాగు చేస్తుండడంతో రైతులు, సాగుదారులకు ఈ పరిహారం అందించడం జరుగుతుందన్నారు. రైతులు కూడా సహకరించాలని కోరారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, నేతలు ఆనందరెడ్డి, రవిరెడ్డి, శంకరాచలం, మంజునాథరెడ్డి, జ్ఞానశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**– అర్డీఓ శ్రీనివాసులునాయుడు**



**చిత్తూరుహెల్త్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఎవరైనా స్కాన్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసి ఫలితం చెప్పినట్లైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అర్డీఓ శ్రీనివాసులునాయుడు హెచ్చరిం చారు. అర్డీఓ శ్రీనివాసులునాయుడు అధ్యక్షతన చిత్తూరు అర్డీఓ కార్యాలయం లోని అర్డీఓ ఛాంబర్‌లో శుక్రవారం చిత్తూరు డివిజన్ పిసిపిఎన్‌డిటి యాక్ట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అర్డీఓ శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ వైద్యాధికారులు, వైద్య సిబ్బంద ప్రజల్లో అవగాహన తీసుకువచ్చి చిత్తూరు డివిజన్ పరిధిలో లింగ నిష్పత్తి సమాన స్థాయికి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రైవేటు ఆసుపత్రులు, ఆర్‌ఎంపిల వద్ద అబార్షన్లు జరిగిన విషయం వెలుగు చూస్తే సత్వరం సమాచారం అందించా లన్నారు. అలాగే తరచు స్కాన్ సెంటర్లపై డెకాయి ఆపరేషన్లు నిర్వహిం చాలన్నారు. ఎక్కడైనా అబార్షన్ జరిగినట్లు నిర్ధారణ అయితే ఆ ఏరియాకు సంబంధించిన అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు బాధ్యత వహించాలన్నారు. అలాగే లైన్ డిపార్ట్‌మెంట్లయిన ఐసిడిఎస్, పోలీసు, హెల్త్ అందరు కలిసి పిసిపిఎన్‌డిటి యాక్ట్‌పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. భ్రూణ హత్యలు నేరమని, బాల్య వివాహాలు చేయరాదని, లింగ నిష్పత్తి ప్రాధాన్యతపై ఎన్జీఓలు, మహిళా సంఘాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా అర్డీఓ శ్రీనివాసులు నాయుడు బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో చిత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ అనూష, డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ లత, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరీ, రాజేంద్రప్రసాద్, శేషాద్రి, రామారావు, ఎన్జీఓలు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పక్కాగా వైద్యం

**– డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి ఆదేశం**

**ఐరాల, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



పిహెచ్‌సికి వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది పక్కాగా వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి వైద్యాధి కారులను ఆదేశించారు. ఐరాల పిహెచ్‌సిని శుక్రవారం డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ పిహెచ్‌సిలోని రికార్డులను పరిశీలించారు. అలాగే అరీనా గది, ల్యాబ్, ఫార్మసీ, లేబర్ రూమ్, వార్డులను తనిఖీ చేసి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అరీనా గదిలో సంజీవని కార్యక్రమంను పరిశీలించిన డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. పిహెచ్‌సిలో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

**చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,**

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు

**– రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్**



**కుప్పం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రెస్కో) పరిధిలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ పరిధి వడ్డిపల్లి, గుడుపల్లె మండలం కంచిబందార్లపల్లి, చిన్నబందార్లపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. గ్రామాల్లో ఉన్న విద్యుత్ స్థంభాలు, విద్యుత్ తీగలు పరిశీలించారు. లూజ్‌లైన్లను ఎప్పటికప్పుడు గుర్తించి మార్చాలన్నారు. అలాగే అవసరమైన చోట్ల పాత విద్యుత్ స్థంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. గృహాలపై వెళ్లే విద్యుత్ లైన్లను తొలగించి సురక్షితంగా మార్చే చర్యలకు ఆదేశించారు. కార్యక్రమంలో కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, రెస్కో డైరెక్టర్లు అమీర్, తులసినాథ్, డిఇ ప్రభాకర్, రెస్కో అధికారులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన తెలుగుయువత అధ్యక్షుడు

**కుప్పం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు ప్రశాంత్ శుక్రవారం కుప్పం కోర్టుకు విచారణ నిమిత్తం హాజరయ్యారు. గత ప్రభుత్వ పాలనలో ఇతనిపై నమోదైన కేసుకు సంబంధించి విచారణకు హాజరు కాగా వచ్చేనెల 17కు కేసును న్యాయమూర్తి వాయిదా వేశారు. ఈసందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ గతంలో రాజకీయ కక్షసాధింపులకు పాల్పడి తమపై అక్రమంగా కేసులు నమోదు చేశారన్నారు. న్యాయస్థానాలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని నిజం తప్పక గెలుస్తుందన్నారు. అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు.

## సిఎం చంద్రబాబుకు...రాఖీ కట్టిన సుగుణమ్మ

**కుప్పం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



సిఎం చంద్రబాబునాయుడుకు కడ సభ్యురాలు సుగుణమ్మ శుక్రవారం రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సుగుణమ్మ అమరావతిలో సిఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత తదితరుల సమక్షంలో సిఎం చంద్రబాబుకు సుగుణమ్మ రాఖీ కట్టారు. అన్నచెల్లెలు, అక్కతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా భావించే రాఖీ పౌర్ణమి రోజు సిఎం చంద్రబాబు నాయుడు తనకు రాఖీ కట్టే అవకాశం కల్పించడంతో సుగుణమ్మ సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేపాల్ నుంచి అందని ఎలాంటి సమాచారం!

**– ఆందోళనలో కుప్పం వాసి కుటుంబీకులు**

**కుప్పం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లిన కుప్పం వాసి విఎస్ బాలసుబ్రమణ్యం గురించి శుక్రవారం సైతం నేపాల్‌దేశం నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో ఆయన కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. ఈనెల 13న నేపాల్‌కు హైదరాబాద్ నుంచి ఈషా కైలాష్ గ్రూప్ సభ్యులతో కలసి బాలసుబ్రమణ్యం నేపాల్‌కు వెళ్లిన విషయం విదితమే. ఈనెల 25న అతను కుటుంబీకులకు ఫోన్ చేయడం ఆపై అతని ఫోన్ పనిచేయక పోవడం, నేపాల్‌లో అకాల వరదలు సంభవించడంతో అదృశ్యమైనాడు. ఈ విషయంగా ఎలాంటి సమాచారం అక్కడనుంచి రాలేదు. మరో పక్క సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో మంత్రి లోకేష్ ఎప్పటికప్పుడు తెలుగు యాత్రికుల వివరాలను ఢిల్లీ ఎపి భవన్ అధికారుల ద్వారా తెలుసుకుని అవసరమైన సహాయ చర్యలకు ఆదేశిస్తున్నారు.

## కుప్పం ప్రాంతంలో మోస్తరు వర్షం

**కుప్పం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
కుప్పం ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. కుప్పం పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో కొంతమేర వాన కురవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఇటీవలి కాలంలో ఎండ వేడిమి సైతం ఉంటోంది. దీంతో శుక్రవారం సాయంత్రం కురిసిన వర్షంతో వాతావరణం సైతం కొంత చల్లబడింది.

## కోలుకున్న చిన్నారులు.. క్షేమంగా ఇళ్లకు



**కుప్పం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
కుప్పం మండలం కంగుంది పంచాయతీ ఎస్టీ కాలనీకి చెందిన ఆరుమంది చిన్నారులు ఆరోగ్యంగా కోలుకుని క్షేమంగా ఇళ్లకు చేరారు. ఈనెల 25వతేది సాయంత్రం ఆరుమంది పిల్లలు ఎర్ర ఆముదం కాయలు తిని అస్వస్థతకు గురై కుప్పం ఏరియా ఆస్పత్రిలో చేరిన విషయ ం విదితమే. ఈవిషయంగా సిఎం చంద్రబాబునాయుడు సైతం ఆరా తీసి పిల్లలకు మెరుగైన వైద్యంకు ఆదేశించారు. కడ పి.డి. వికాస్ మర్మత్ ఆస ్పత్రిలో చిన్నారుల ఆరోగ్య స్థితిపై వైద్యులతో చర్చించి మెరుగైన వైద్య సేవలు అందించారు. పిఐఎస్‌లో చికిత్స పొందిన ఓ చిన్నారి సైత ం కోలుకుంది. కుప్పం ఏరియా ఆస్పత్రిలో పిల్లల ఆరోగ్య పరిస్థితిపై తహశీల్దార్ ప్రకాష్‌బాబు నివేదిక తీసుకున్నారు. పిల్లలు కోలుకున్నట్లు వైద్యులు తెలపడంతో డిశ్చార్జ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి ధనశేఖర్, ఆర్ఐ వేణుగోపాల్, విఆర్వో శ్రీనివాసగౌడ, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలపై అవగాహన సదస్సు



**శాంతిపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
మండలంలోని కొల్లుపల్లి గ్రామంలో ఎస్సై మారెప్ప శాంతిభద్రతలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. గ్రామాల్లో గంజాయి, అక్రమ మద్యం తరలింపు తదితరాలు చేపడితే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు ఎవరూ విఘాతం కల్పించరాదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరుగుతాయని ఇవి సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

చిట్వేలి, ఆగస్టు 28 ప్రభాతవార్త:



అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, నమ్మకానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పండుగను శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున రాఖీ పౌర్ణమిని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి, తిలకం దిద్ది, హారతి ఇచ్చి వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను కోరుకోవడం విశేషం.సోదరులు తమ సోదరీమణులకు బహుమతులు అందించి, జీవితంలో ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇస్తారు. దీంతో కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానుబంధాలు మరింత బలపడతాయని భావిస్తారు.రాఖీ అనేది కేవలం ఒక దారం మాత్రమే కాదని, పరస్పర ప్రేమ, బాధ్యత, రక్షణకు ప్రతీకగా భావిస్తారు. పురాణాల్లో రక్షాబంధన్‌కు సంబంధించి శ్రీకృష్ణుడు-ద్రౌపది, బలి చక్రవర్తి-లక్ష్మీదేవి వంటి పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. ఇవన్నీ ఆపద సమయంలో ఒకరికొకరు అండగా నిలవాలనే సందేశాన్ని అందిస్తాయి. ప్రస్తుత కాలంలో సోదరుడు మాత్రమే సోదరిని రక్షించాలనే భావనకు బదులుగా, సోదరసోదరీమణులు పరస్పరం ఒకరికొకరు అండగా నిలవాలనే భావనకు ప్రాధాన్యం పెరుగుతోంది. దూర ప్రాంతాల్లో నివసించే కుటుంబ సభ్యులు సైతం రాఖీ పండుగ సందర్భంగా స్వగ్రామాలకు చేరుకుని రాఖీలను సోదరులకు కట్టడం, సోదరీమణులచే కట్టించుకోవడం విశేసతను సంతరించుకుంటుంది. దీంతో పండుగ వాతావరణం మరింత సందడిగా మారుతోంది. ప్రేమ, ఆప్యాయత, పరస్పర గౌరవం, కుటుంబ ఐక్యతను చాటిచెప్పే రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో సంతోషాలను నింపాలని భావించడం ఇందులోని పరమార్థం.

## 5 కిలోల గంజాయి స్వాధీనంఒక వ్యక్తి అరెస్ట్

తిరుపతి క్రైమ్ ఆగస్ట్ 28 ప్రభాతవార్త :

తిరుపతి పట్టణంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ విక్రయించేందుకు ప్రయత్నించిన నిందితుడిని తిరుపతి ఈస్ట్ సిఐ శ్రీనివాసులు అరెస్ట్ చేశారు. సిఐ సమాచారం మేరకు తిరుపతి ఎస్పి సుబ్బారాయుడు ఆదేశాల మేరకు గంజాయిపై తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో రాబడిన పక్కా సమాచారంతో రేణిగుంట రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి నుండి గంజాయిని కొనుగోలు చేసి, తిరుపతిలోని విష్ణునివాసం ప్రాంతానికి తరలించి, అధిక ధరలకు ఇతరులకు విక్రయించేందుకు తీసుకు వెళ్తున్నట్లు గుర్తించారు. నిందితుడి వద్ద ఉన్న కాలేజీ బ్యాగులో 2 కిలోలు మరియు 3 కిలోల చొప్పున రెండు ప్యాకెట్లలో మొత్తం 5 కిలోల గంజాయి లభించగా, వాటిని తహసీల్దార్ మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, తిరుపతి అర్బన్ సురేష్ బాబు సమక్షంలో పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి కొనుగోలు చేసి, తిరుపతి పట్టణంలోని యువకులకు అధిక ధరలకు విక్రయించేందుకు నిందితుడు ప్రయత్నించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి, గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయానికి సంబంధించి తదుపరి దర్యాప్తు చేపడుతున్నారు. గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు విక్రయాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ఆక్రమిత కాల్వ పోరంబోకు భూమిలో...నాగాలమ్మ విగ్రహాలు

-విగ్రహాల తొలగింపుపై ఉద్రిక్తత..పోలీసుల మోహరింపు



తిరుపతిరూరల్, ఆగస్టు28 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ మండలం పైడిపల్లిలో కాల్వపోరంబోకు భూమిలో నాగాలమ్మ విగ్రహాలు ఏర్పాటు చేయడం ఉద్రిక్తతకు దారితీసింది. ప్రభుత్వభూమిలో అనుమతి లేకుండా విగ్రహాలు ప్రతిష్టించారని ఆరోపిస్తూ గ్రామ రెవెన్యూ అధికారి మురళి తిరుపతిరూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పహార ఏర్పాటు చేశారు. రెవెన్యూ అధికారులు విగ్రహాల తొలగింపుకు ప్రయత్ని ంచగా, వాటిని ఏర్పాటు చేసినవాళ్ళు పండితుల సమక్షంలోనే తొలగించాలని పట్టుబట్టారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కాల్వపోరంబోకు భూమిలో ఎలాంటి అక్రమణలను సహించబోమని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ ఘటనపై రెవెన్యూ...పోలీసులు ఎలా వ్యవహరిస్తారో వేచి చూడాలి.

## విజన్-2047 లక్ష్యాలకు వేగం



-వీడియో కాన్ఫరేన్స్‌లో సి.ఎం. సమీక్ష

తిరుపతిరూరల్, ఆగస్టు28 ప్రభాతవార్త:

విజన్ యాక్షన్ యానిట్ పి4 మార్గదర్శకాల అమలుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వీడియో కాన్ఫరేన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో తిరుపతి ఆర్డీఓ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఆర్డిఓ రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ఇలాంటి సమగ్ర సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని, వీటి ద్వారా విజన్-2047 లక్ష్యాలను త్వరితగతిన సాధించగలమని పేర్కొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థత అమలు, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం కీలకమని సూచించారు. చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇప్పటికే పూర్తయిన ప్రాజెక్టుల వివరాలను ఎమ్మెల్యే సమావేశంలో వివరించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదరిక నిర్మూలన, ప్రతి కుటుంబ ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, అర్హులైన ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ప్రపంచ స్థాయి కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చి, అభివృద్ధికి ఊతమిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ విషయాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే సమస్యలను దృష్టిలో ఉంచుకుని నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, సేవా భావంతో పని చేయాలని, ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రామ్మోహన్ పాల్గొన్నారు.

## గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా

-ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్

పుత్తూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందుతోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. మండలంలోని తడుకు పంచాయతీ పరిధిలోని ఎగువ, దిగువ గూలూరు గ్రామాలకు రూ. 1.50 కోట్లతో ఆర్‌డిఎస్‌ఎస్ పథకం ద్వారా నిరంతర విద్యుత్ సరఫరా జరిగే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఈ రెండు గ్రామాల్లో తరచూ విద్యుత్ సమస్య నెలకొనేదని, దీర్ఘకాలంగా వున్న ఈ సమస్యను ప్రస్తుతం పరిష్కరించామని తెలిపారు. త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందుబాటులోకి వచ్చినందున ఇకపై ఈ గ్రామాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని దీని వల్ల మంచినీటి సరఫరాలో కూడా ఇబ్బందులు వుండవని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య, ఎస్ఇ చంద్రశేఖరరావు, డిఇ బాలాజీ, తడుకు సింగిల్ విండో అధ్యక్షుడు కరుణ యాదవ్, రూరల్ టిడిపి అధ్యక్షుడు అరవ బాలాజీ, తడుకు మాజీ సర్పంచ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 44 ఎర్రచందనం కేసుల్లోని మోస్ట్ వాంటెడ్...

అంతర్రాష్ట్ర స్మగ్లర్ అరెస్ట్

-7ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం

తిరుపతి క్రైమ్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల్లో మోస్ట్ వాంటెడ్ అంతరాష్ట్ర స్మగ్లర్ను ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం ఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం అరెస్టు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ మరియు ఆడిషినల్ ఎస్పీ జె. కులశేఖర్ ఆధ్వర్యం లో శేషాచల అడవులలో ఎప్పటికప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడంతో పాటు, ఎర్ర చందనం కేసులలో ముద్దాయిలుగా ఉంటూ తప్పించుకొని తిరుగుతున్న అంతర రాష్ట్ర స్మగ్లర్లను చట్టం ముందు నిలబెట్టడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసారు.అందులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున టాస్క్ ఫోర్స్ బృందం, స్టేట్ ఇంటేలిజెన్స్ బృందంకు మరియు అటవీ సిబ్బంది కి రాబడిన ఖచ్చితమైన సమాచారంతో చిత్తూరు జిల్లా, గుడిపాల మండలం, చిత్తపార ఫారెస్ట్ బీటు, పనాటురు సమీపమునగల చిత్తూరు-వేలూరు రోడ్డు నందు గల అండర్ బ్రిడ్జ్ సమీపమున వాహనాలు తనిఖీ చేస్తూ ఉండగా హ్యుండాయ్ కంపెనీకి చెందిన వెన్యూ వాహనము లో ఎర్ర చందనం అక్రమ రవాణా చేస్తూ ఉండిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని వారి నుండి ఒక కారు, ఒక మోటార్ అపాచీ సైకిల్ తో సహా 7 ఎర్రచందనం దొంగలు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో పలు జిల్లాలలో 44కి పైగా ఎర్ర చందనం కేసు లలో మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న అంతర్ రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్ తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా సంబంధించిన వారిని కూడా అరెస్ట్ చేసారు. అంతర రాష్ట్ర స్మగ్లర్ ను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బా రాయుడు అభినందించడం తో పాటు వారికి రివార్డ్ లు ప్రకటించారు.మున్ముందు కూడా ఎర్ర చందనం అక్రమ రవాణా నివారణ మరియు స్మగ్లింగ్ చేసే వారి పై కఠిన చర్యలు కొనసాగుతుంది అని నేరస్థులను హెచ్చరించారు.

## శుభాలు కలగాలి

-ఛండీహోమంలో ప్రముఖులు



తిరుపతి,ఆగస్టు 28ప్రభాతవార్త:

శ్రావణమాస పౌర్ణమి ఘడియల్లో శుక్రవారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఛండీహోమం నిర్వహించారు. ఉదయం అమ్మవారిని మేల్కొలిపి విశేష అభిషేకాలు జరిపించారు. అనంతరం అమ్మవారిని అలంకరణచేసి పూజలు చేశారు. భక్తులకు దర్శనం కల్పించారు. పౌర్ణమి సందర్భముగా చండీ హోమం ఆలయ అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాసులు,ఎస్వీబిసి చైర్మన్ బి. శ్రీధర్ వర్మ, ఆలయ చైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, పాలకమండలి సభ్యులు ,ఆలయ ఈఓ ఎ.జయకుమార్ పాల్గొన్నారు. భక్తులందరికీ అమ్మవారి ప్రసాదాలు అందజేశారు.

## పద్మావతి తెలుగు అధ్యయనశాఖ సందర్శనలో ఆచార్య ఇనాక్



తిరుపతి,ఆగస్టు 28ప్రభాతవార్త:

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖను సాహితీవేత్త పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ శుక్రవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా తెలుగు శాఖ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థినులు ఆయనకు స్వాగతం పలికారు.తెలుగు సాహిత్యా భివృద్ధికి ఆచార్య కొలకలూరి ఇనాక్ చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా శాఖాధ్యక్షురాలు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి గుర్తు చేశారు. తెలుగు, ఆంగ్లం, జర్నలిజం శాఖల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులతో సాహిత్య పరిశోధనాం శాలపై ఆత్మీయంగా ముచ్చటించారు. విద్యార్థులు సృజనాత్మకతను పెంచుకొని సమాజం పట్ల బాధ్యతా యుతంగా ఉండి మంచిగా జీవితంలో స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు, ఆంగ్ల, జర్నలిజం శాఖల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థినులు పాల్గొన్నారు ముఖాముఖి అనంతరం తెలుగు అధ్యాపకులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, డాక్టర్.వై. సుభాషిణి, డాక్టర్ బి.లక్షీ ్మ ప్రియ, ఆంగ్ల శాఖ అధ్యాపకులు ఆచార్య టి.భారతి, ఆచార్య వి. నిర్మల జర్నలిజం శాఖ అధ్యాపకులు ఆచార్య కిరణ్‌ప్రసాద్, పరిశోధకులు,విద్యార్థులందరూకలిసిఆచార్యఇనాక్‌నిదుశ్శాలువాతోసన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## చౌకడీలర్ల సమ్యలు పరిష్కరించాలి

పెద్దపంజాణి ఆగస్టు28 ప్రభాతవార్త:

ప్రభుత్వం తరపున ప్రజలకు నిత్యావసర సరుకులను ప్రతినెలా సరఫరాచేస్తున్న చౌకదుకాణాల డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీలర్ల సంఘం నాయకులు శుక్రవారం తహశీల్దార్ రమ్మూర్తికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం డీలర్లుకు ఇస్తున్న కమీషన్‌ను రూపాయి నుంచి మూడురూపాయలకు పెంచి అందించాలన్నారు.అలాగే ఎంఎల్ఎస్ స్టాకు పాయింట్లవద్దే బియ్యం బస్తాలను తూకంవేసి రేషన్‌దుకాణాకు క్లియర్‌కోడ్ స్కానింగ్ తరువాత పంపిణీచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ప్రకాష్, కుమార్, గంగప్ప, కరుణ, ధర్మ,

## తాగిన మత్తులో కాలు జారిపడి వ్యక్తి మృతి

తిరుపతి క్రైమ్ ఆగస్టు 28 ప్రభాత వార్త :

తాగిన మత్తులో నిర్మాణంలో ఉన్న భవనం పై నుండి కాళ్లు జారిపడి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన ఘటన తిరుపతి ఎస్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేణిగుంట రోడులో చోటుచేసుకుంది. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు సమాచారం మేరకు చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలం ఆముదాల గ్రామానికి చెందిన నరసింహులు వయసు 34 వృత్తి రీత్యా భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తూ జీవనం సాగించేవారు. ఇదిలా ఉండగా శుక్రవారం పనిలో భాగంగా తిరుపతి రేణిగుంట రోడ్డులోని ఆంధ్ర కేసరి సిగ్మా హాస్పిటల్ సమీపాన నిర్మాణంలో ఉన్న భవనాల్లో పనిచేస్తూ తాగిన మత్తులో మొదటి అంతస్తు నుండి కాలుజారి కిందపడ్డాడు. తీవ్ర రక్తస్రావంతో బాధితుడుని రుయా ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనంతరం మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. తర్వాత మృతుడి అన్న రవి ఫిర్యాదు మేరకు ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 28 ప్రభాతవార్త :



శ్రావణమాసం పురస్కరిం చుకొని రాస్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కొర్లగుంట లోని ప్రసన్న భారతి పాఠశాల నందు రాస్ మహిళా సంఘాల అధ్వ ర్యంలో ఘనంగా సామూహిక వరలక్షీ ్మ పూజను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్.వెంకటరత్నం పాల్గొని మహిళలకు క్రమశిక్షణతో పాటు ఆధ్యాత్మిక భావన ఎంతో అవసరమని, మహిళలు ఎంతో పవిత్రంగా భావించే శ్రావణమాసంలో ఇంతమంది మహిళలతో సామూహిక వరలక్షి ్మ వ్రతం నిర్వహించకోవడం ఆనందదాయకమని తెలిపారు. పూజ అనంతరం లబ్దిదారులకు బెడ్ షీట్లు, చేతి కర్రలు, మూడు చక్రాల సైకిల్, వీల్ చైర్,వినికిడి యంత్రాలు పంపిణీ చేయడం జరిగినది. దాదాపు 300 వందల మంది మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో రాస్ సంయుక్త కార్యదర్శి .యం.మమత పొదుపు సంఘాల ప్రాజెక్టు డైరెక్టర్ .వీ.నాగరాజు పాఠశాల ప్రిన్సిపాల్ .ఈశ్వరి రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 29, 30న స్పెషల్ క్యాంపైన్ డే నిర్వహణ

-ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 28 ప్రభాతవార్త:

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపైన్ డే నిర్వహించనున్నామని 167 నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఈనెల 29,30వ తేదీల్లో 167 తిరుపతి నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈ స్పెషల్ కాంపెయిన్ డే నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే నోటీసు అందుకున్న వారు షెడ్యూల్ డేట్ కన్నా ముందే విచారణకు హాజరి తగు పత్రాలను అందజేయవచ్చునని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఖీ।ఖి)లో భాగంగా క్లైములు మరియు అభ్యంతరాల్ని స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు మరియు సూపర్వైజర్స్ ఖచ్చితంగా పాల్గొనాలని, లేని యెడల శాఖపరమైన చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ ఆ ప్రకటనలో హెచ్చరించారు. ఓటర్లు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిద్ధేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన దేవదాయ శాఖ కమిషనర్

-భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచన

యర్రావారిపాలెం, ఆగస్టు 28 ప్రభాతవార్త :



తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలం తలకోనలోని శ్రీ సిద్ధేశ్వరస్వామి దేవస్థానాన్ని దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి భక్తులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, క్యూ లైన్లు, వసతి సౌకర్యాలు, తాగునీటి వసతులు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా దేవస్థాన అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్‌ను వెంటనే సిద్ధం చేసి తదుపరి చర్యలు చేపట్టాలని కార్యనిర్వహణాధికారి రవీంద్ర రాజు , ధర్మకర్తల మండలికి కమిషనర్ సూచించారు.టీటీడీ దేవస్థాన నిధులతో చేపట్టనున్న ప్రధాన ఆలయ పునర్నిర్మాణ పనులకు సంబంధించిన ప్లాన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఆలయ పరిధిలోని కోనేరు అభివృద్ధి, పునరుద్ధరణ, సుందరీకరణకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కోనేరులోని నీటిని శుభ్రపరచడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని, నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతులను మరింత పెంచాలని, మరుగుదొడ్లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా సమర్థవంతమైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు.భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలను మరింత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమం లో తలకోన ఆలయకమిటీచైర్మన్‌సోమనాథ్‌రెడ్డి, కార్యనిర్వహణధికారి రవీంద్ర రాజు, ఆలయ అధికారులు పాల్గొన్నారు

## దేశమ్మ అమ్మవారిని దర్శించుకున్న రోజా

పుత్తూరు(నగరి), ఆగస్టు 28 ప్రభాతవార్త :



నేత్ర ప్రదాయనిగా పేరొందిన నగరి పట్టణంలోని శ్రీ దేశమ్మ అమ్మవారిని పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణ శుక్రవారం అమ్మవారిని దర్శించుకుని పొంగలి నేవైద్యం సమర్పించుకుని, ప్రత్యేక పూజలు చేయడం రోజా ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఆలయంలో అమ్మవారిని భక్తి, శ్రద్ధలతో సేవించి పొంగలి నైవేద్యాన్ని సమర్పించారు. నగరి నియోజకవర్గ ప్రజలు సుఖ, సంతోషాలు, ఆయురారోగ్యాలతో సంతోషంగా వుండాలని అమ్మవారికి ప్రార్థించినట్టు తెలిపారు.



## శ్రీ చెంగాళమ్మ అమ్మవారికి గాజుల అలంకారం

సూళ్లూరుపేట ఆగస్టు 28 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాళ మాత పరమేశ్వరి దేవికి శ్రావణ మాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని గాజుల అలంకారాన్ని చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. వివిధ రకాల గాజులతో అమ్మవారికి ప్రత్యేకంగా చేసిన అలంకారాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున దేవస్థానానికి తరలివచ్చారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బి.ప్రసన్న లక్ష్మి పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## వీనస్ ఆసుపత్రి వారిచే...ట్రాఫిక్ నియంత్రణ బ్యారికేడ్లు

సూళ్లూరుపేట, ఆగస్టు 28 ప్రభాత వార్త: సూళ్లూరుపేటలోని వీనస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఉపయోగించే బ్యారి కేడ్లలను స్థానిక పోలీసులకు శుక్రవారం అందజేశారు. ఆసుపత్రి ఎండి వెంకన్న బాబు చేతుల మీదగా సిఐ ఎం మురళీకృష్ణ, ఎస్సై జి.అజయ్ కుమార్‌లకు ఈ బ్యారి కేడ్లను అందజేశారు.




## మంత్రి కందుల దుర్గేష్ కురాఖీ కట్టిన... ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ కు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీశుక్రవారం రాఖీ కట్టారు. సూళ్లూరుపేటలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర సినీ ఫోటోగ్రఫీ, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మంత్రికి రాఖీ కట్టి స్వీట్స్ తినిపించారు. ఈ సందర్భంగా మంత్రికందుల దుర్గేష్ ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించారు. రక్షాబంధన్ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు. కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. సమాజంలో మహిళల భద్రతతో పాటు వారి పురోగతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్,ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ఏజ్ కిషోర్, నాగిశెట్టి పార్థసారథి, దంతాల రవి,హనుమంతరావు,జనసేన నాయకులు మా భాష,ఆవుల దాస్,పద్మజతదితరులు పాల్గొన్నారు.

## వైవిధ్యమైన పాత్రలతో సుమన్‌కు ప్రత్యేక గుర్తింపు



తిరుపతి విద్య, ఆగస్టు 28 ప్రభాతవార్త: ప్రముఖ సినీ నటుడు సుమన్ జన్మదిన వేడుకలను ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద సుమన్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు డా. పర్చూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ్ మాట్లాడుతూ, ఎలాంటి సినీ కుటుంబ నేపథ్యం లేకుండా చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించి తన ప్రతిభతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన నటుడు సుమన్ అని అన్నారు. అన్నమయ్య చిత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామిగా నటించి భక్తుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ముఖ్యఅతిథి, ప్రముఖ న్యాయవాది సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సుమన్ మృదుస్వభావి, స్నేహశీలి, మానవతావాది అని కొనియాడారు. విభిన్న పాత్రల్లో నటిస్తూ కోట్లాది మంది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారని అన్నారు. కార్యక్రమంలో మణికంఠ, మాధవ్, లోకేష్ రెడ్డి, బాలమురళి గౌడ్, ఖాదర్, భరత్, నాగవర్ధన్, ప్రమోద్ కుమార్, అడ్వకేట్ సుధాకర్ మాదిగ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

### ఆగిన గుండెను బ్రతికించిన వైద్యులు...

# అంబులెన్స్ రాక ఆలస్యంతో పోయిన ప్రాణం

**-కొన్ని నిమిషాల్లోనే ఆనందం ఆవిరి -చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో విషాదం**





చిన్నగొట్టిగల్లు,ఆగస్టు 28 ప్రభాతవార్త: ఆగిపోయిన గుండెను వైద్యులు తమ శ్రమతో తిరిగి కొట్టుకునేలా చేశారు. ప్రాణం దక్కిందన్న ఆనందంతో ఆసుపత్రి సిబ్బంది, అక్కడి రోగులు వైద్యులను దేవుళ్లుగా కొనియాడారు. అయితే ఆ ఆనందం కొన్ని నిమిషాల్లోనే ఆవిరైపోయింది. మెరుగైన వైద్యం కోసం తరలించాల్సిన సమయంలో అంబులెన్స్ సకాలంలో అందుబాటులోకి రాకపోవడంతో ఆ రోగి మృత్యువాత పడిన విషాద ఘటన చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. చిన్నగొట్టిగల్లు మండలం చెట్టేవారిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని వంకమధ్యవారిపల్లికి చెందిన గోపాల్ సాధారణ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడు. ఆసుపత్రిలో ఉండగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే అప్రమత్తమైన వైద్యులు జ్యోతి ప్రకాష్, శ్రీధర్ రోగిని పరిశీలించగా పల్స్ లేకపోవడాన్ని గుర్తించారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వైద్యులు సీపీఆర్ నిర్వహించి, ఇంట్యూబేషన్ చేసి అత్యవసర ఇంజక్షన్లు అందించారు. వైద్యుల నిరంతర శ్రమతో కొద్దిసేపటికి రోగిలో శ్వాస మొదలైంది. ఆగిపోయిన గుండెను వైద్యులు తిరిగి స్పందించేలా చేయడంతో అక్కడున్న రోగులు, ఆసుపత్రి సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. వైద్యులు నిజంగా దేవుళ్లే అంటూ ఆనందం వ్యక్తం చేశారు. అయితే ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. రోగి పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వెంటనే ఉన్నతాసుపత్రికి తరలించాలని వైద్యులు నిర్ణయించారు. ఇందుకోసం వైద్యులే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసినప్పటికీ సకాలంలో అంబులెన్స్ అందుబాటులోకి రాలేదని సమాచారం. పక్క మండలాల అంబులెన్స్‌లను సంప్రదించినా ఈ మండలానికి రావడం సాధ్యం కాదని చెప్పినట్లు తెలుస్తోంది. భాకరాపేటకు సంబంధించిన అంబులెన్స్ ఆటోనగర్‌లో ఉందని, అక్కడి నుంచి రావడానికి కనీసం రెండు గంటల సమయం పడుతుందని సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. అంబులెన్స్ కోసం ఎదురు చూస్తున్న సమయంలో రోగి పరిస్థితి మరింత విషమించి చివరకు మృతి చెందాడు. కొద్దిసేపటి క్రితమే ఆగిపోయిన గుండెను వైద్యులు కష్టపడి కొట్టుకునేలా చేసి ప్రాణం పోశారు, కానీ.. సకాలంలో అంబులెన్స్ అందక పోవడంతో ఆ ప్రాణాన్ని కాపాడలేకపోయారన్న విషాదం అక్కడి సిబ్బందిని, రోగులను కలచివేసింది. సకాలంలో అంబులెన్స్ అందుబాటులో ఉండి ఉంటే రోగిని ఉన్నత వైద్య కేంద్రానికి తరలించే అవకాశం ఉండేదని, అంబులెన్స్ ఆలస్యం కూడా మృతికి కారణమై ఉండవచ్చని వైద్యులు పేర్కొన్నట్లు సమాచారం. అయితే మృతికి ఖచ్చితమైన వైద్య కారణాలు సంబంధిత అధికారులు నిర్వహించే విచారణలో తేలాల్సి ఉంది.

**అత్యవసర వేళల్లో అంబులెన్స్ ఎక్కి?:**

చిన్నగొట్టిగల్లు మండలానికి అత్యవసర సమయాల్లో అందుబాటులో ఉండేలా ప్రత్యేక 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని చిన్న గొట్టిగల్లు మండల వైఎస్ఆర్సిపి మహిళ ఉపాధ్యక్షురాలు బి గాయత్రి డిమాండ్ చేశారు. ఆగిపోయిన గుండెను కాపాడిన వైద్యులకు అవకాశం ఉన్నా, అంబులెన్స్ లేక ప్రాణాన్ని కాపాడలేకపోయిన పరిస్థితి పునరావృతం కాకూడదని ప్రజలు కోరుతున్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఘన స్వాగతం



రేణిగుంట, ఆగస్టు 26 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడికి తిరుపతి విమానాశ్రయంలో టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం విమానాశ్రయానికి చేరుకున్న స్పీకర్‌ను తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్‌అఫిషియో సభ్యుడు, టీడీపీ రాష్ట్ర నాయకులు డాలర్స్ దివాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతించారు. ఈ సందర్భంగా డా. డాలర్స్ దివాకర్ రెడ్డి స్పీకర్ అయ్యన్నపాత్రుడిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇరువురు ఆత్మీయంగా అభివాదం చేసుకుని జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం, రాజకీయ అంశాలపై కొద్దిసేపు చర్చించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడికి స్వాగతం పలికేందుకు టీడీపీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు విమానాశ్రయానికి చేరుకున్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, టీడీపీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌చార్జి జేబీ శ్రీనివాస్, మక్కి యాదవ్ తదితరులు స్పీకర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు రోడ్డు మార్గంలో తిరుపతి బయలుదేరి వెళ్లారు.

## గరుడ వాహనంపై కలియుగ వైకుంఠవాసుడు



చంద్రగిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త: శ్రీ మహావిష్ణువుకు నిత్య వాహనమైన గరుడ వాహనంపై కలియుగ వైకుంఠవాసుడు తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం పౌర్ణమిని పురస్కరించుకుని గరుడవాహన సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రాత్రి 7 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తిని మండపానికి తీసుకువచ్చి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి గరుడవాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ పండు వెన్నెలలో దేవదేవుడు ఆలయ తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను ఆశీర్వదించారు. ఈ వాహనసేవలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ఆనుంబట్టు ధనశేఖర్, ఆలయ అర్చకులు మురళి కృష్ణమా చార్యులు, కళ్యాణ సుందర్, జమేధార్ భువనేశ్వరి, కేశవులు రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయండి!



చంద్రగిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త: రెండేళ్ళకు పైగా యావత్ ప్రపంచాన్ని ప్రాణ భయంతో వణికించిన కరోనా వంటి అత్యంత విపత్కర పరిస్థితుల్లో మా ప్రాణాలను పణ్ణంగా పెట్టి రోగులకు సేవలందించామని వైద్య ఆరోగ ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు అన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ఏరియా ఆసుపత్రి)లో కాంట్రాక్ట్ పద్దతిన విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది శుక్రవారం తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ళ తరబడి రోగుల సేవలో మమేకమైన తమను పర్మినెంట్ చేయడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం విచారకరమన్నారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ ్య శాఖలో వివిధ కేటగిరీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు 2026 జూన్ 17న విజయవాడ, ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఆపై జూలై 17న 45 రోజులు గడువుతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు 5డిమాండ్లతో వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇకనైనా తమ డిమాండ్ల పరిష్కరించాలని కోరారు.

## సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలి

**-విద్యార్థులకు అదనపు ఎస్పీ శ్రీలత సూచన**




తిరుపతి విద్య, ఆగస్టు 28 ప్రభాతవార్త: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని అదనపు ఎస్పీ ఎం. శ్రీలత సూచించారు. శ్రీరామ ఇంజినీరింగ్ కాలేజీలో ప్రథమ సంవత్సరం బి.టెక్ విద్యార్థులకు మహిళలు, బాలల భద్రత, సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ ఎం. శ్రీలత, తిరుపతి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. తమీమ్ అహ్మద్ ముఖ్య వక్తలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహిళలు, బాలలపై జరుగుతున్న నేరాలు, బాల్య వివాహాలు, బాలల అశ్లీలత, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియాను అధికంగా వినియోగించడం వల్ల కలిగే మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో పరిచయాలు పెంచుకోవడం, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం, చెడు స్నేహాల వల్ల ఎదురయ్యే ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న సేఫ్టీ యాప్స్, పోలీస్ మరియు ఇతర అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను విద్యార్థులకు తెలియజేశారు. ఆపద సమయంలో భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించి సహాయం పొందాలని సూచించారు. సైబర్ నేరాలకు గురికాకుండా పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు తదితరాలను అపరిచితులతో పంచుకోకూడదని అవగాహన కల్పించారు. విద్యార్థులు సెల్‌ఫోన్, సోషల్ మీడియా వినియోగానికి పరిమితులు విధించుకుని చదువుపై దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి స్నేహాలను ఏర్పరచుకోవాలని వక్తలు సూచించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవింద్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె. జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎన్. వాసు, జాతీయ సేవా విభాగం అధికారి ఎస్. చక్రి శ్రీధర్, విభాగాధిపతులు, కళాశాల సిబ్బంది, ప్రథమ సంవత్సరం బి.టెక్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## బ్రహ్మోత్సవాల ముందు...బాలాజీ నగర్‌లో విస్తృత తనిఖీలు

**-27 మంది అనుమానితులు అదుపులోకి**



తిరుమల, ఆగస్టు 28ప్రభాతవార్తప్రతినిధి: రాబోయే శ్రీవారి బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో భద్రతా చర్యలను మరింత ముమ్మరం చేయడంలో శుక్రవారం ఉదయం బాలాజీ నగర్‌లో నాఖాబందీ నిర్వహించారు. తిరుమల డీఎస్పీ విజయశేఖర్ పర్యవేక్షణలో తనిఖీలు చేపట్టారు. నాలుగు బృందాలుగా ఏర్పడి బాలాజీ నగర్ ప్రాంతంలో ఏకకాలంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో 670 ఇళ్లను పరిశీలించారు. సరైన గుర్తింపు కార్డులు లేని 27 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. గుర్తింపు లేని 3 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

## రేపు సీఎం చంద్రబాబు జిల్లాకు రాక



తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 28 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగస్టు 30న తిరుపతి జిల్లాలో పర్యటించను న్నారు. ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లు, భద్రతా చర్యల పై శుక్రవారం జిల్లా ఎస్పి ఎల్. సుబ్బారాయుడుతో కలసి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం అయ్యేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగస్టు 30న శ్రీకాళహస్తి సిసిఎన్ కన్వెన్షన్ హాల్ నందు జరగనున్న వివాహ కార్యక్రమానికి హాజరు కానున్నారని, ఈ పర్యటనలో భాగంగా శ్రీకాళహస్తిలోని ఎంజిఎం హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారని, అక్కడి నుండి సిసిఎన్ కన్వెన్షన్ హాల్ వరకు భద్రత, ట్రాఫిక్, పారిశుధ్య ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విఐపి, వివిఐపి, అతిథుల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించి, ట్రాఫిక్‌ను నియంత్రిం చాలని సూచించారు. అడ్వాన్స్డ్ అంబులెన్స్‌లు, జనరేటర్లు, ప్రత్యామ్నాయ విద్యుత్ సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో శ్రీకాళహస్తి ఆర్డిఓ భానుప్రకాష్ రెడ్డి, అడిషనల్ ఎస్ పి లు రామకృష్ణ, శ్రీనివాస రావు, డి ఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజా నాయక్, జిల్లా రవాణా అధికారి మురళి మోహన్, తొట్టంబేడు తహశీల్దార్ భారతి, డీఎస్పీలు, ఎస్సైలు, భద్రతా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు వేపాకు, నిమ్మకాయల అలంకారం



శ్రీకాళహస్తి,ఆగస్టు 28 ప్రభాతవార్త: నియోజకవర్గం అధ్యాత్మిక ధ్యాన కేంద్రంగా విరాలజిల్లుతుందని ఇక్కడి ముత్యాలమ్మగుడిలో వెలసిన ముత్యాలమ్మకు శ్రావణ మాసం శుక్రవారం సందర్భంగా ప్రతేక అలంకారాలను నిర్వహిస్తున్నారు. ఆలయ పూజారి బండారు పరమేశ్వర్ చక్కటి అలంకారాలు నిర్వహిస్తున్నారు. శ్రావణ మాసం పూరస్కరించుకొని శుక్ర,మంగళవారాల్లో ముత్యాలమ్మకు ప్రత్యేకాలం కారాలతో ముస్తాబు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో మూడవ శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి వేపాకుతో పాటు నిమ్మకాయలతో ప్రత్యేకాలంకారం నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయానికి భక్తుల తాడికి పెరిగింది. పట్టణంలోని నలుమూలల్లోని మహిళలు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించు కోవటమే కాకుండా గాజులు, జాకెట్, పసుపు, కుంకులను సమర్పించి అమ్మవారికి పూజలు జరిపారు. మహిళా భక్తులకు సుదర్శనం కోసం చక్కటి ఏర్పాట్లు చేసారు. మహిళా భక్తుల భాగస్వామ్యం ఉన్న ఆలయాల్లోప్రత్యేక ఏర్పాట్లును ఆదేశించారు. ఈ మేరకు ఇఓ బికె వెంకటేశులు ఆదేశాలతో చిన్న ఆలయాల పర్యవేక్షకులు లక్ష్మయ్య పరిశీలిస్తున్నారు.

## శివయ్యసేవలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాదవన్



శ్రీకాళహస్తి,ఆగస్టు 28 ప్రభాతవార్త: రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాదవన్ శుక్రవారం వాయులింగేశ్వరుని దర్శనార్థం కుటుంబ సభ్యులతో వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. కాగా రాష్ట్ర బిజెపి అధ్యక్షునికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్ సారథ్యంలో ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. దక్షిణ గోపురం వద్ద ప్రోటోకాల్ ఎఇఓ లోకేస్‌బాబు, ఎపిఆర్ఓ రవిలువేద పండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఆలయ ఇఓ బికె వెంకటేశులు స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. స్వాగతం పలికిన వారిలో ధర్మకర్తల మండలి సభ్యురాలు కోలా వైశాలి, ప్రత్యేకాహ్వానితులు శైలజ బిజెపి నాయకులు హాజరయ్యారు.

**శివయ్య సేవలో హైకోర్టు న్యాయమూర్తి:**

దక్షిణకైలాసంగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని శుక్రవారం న్యాయమూర్తి అలపాటి గిరిధర్ దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులచే ప్రత్యేక ఆశీర్వచనాలను అందించి, తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఓ బికె వెంకటేశులు, టెంపుల్ ఏఈఓ విద్యాసాదర్‌రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ లోకేష్‌బాబు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక కార్యక్రమాలతో ... శాంతి సౌఖ్యం: బియ్యపు



శ్రీకాళహస్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక నగరంలో మరో ధార్మిక కేంద్రం అయ్యప్పస్వామి ఆలయం అని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. శ్రీకాళహస్తికి సమీపంలోని నందిహిల్స్‌లో నూతనంగా నిర్మించిన అయ్యప్ప ఆలయ కుంబాభిషేకానికి తన అనుచరులతో కలసి బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు పాల్గొన్నారు. శబరి మల అయ్యప్పస్వామి వారి తత్వమసి సేవా సమితి సారథ్యంలో దక్షిణ కైలాసంలో మరో ఆధ్యాత్మిక ఆలయాన్ని నిర్మించారు. ఈ కుంబాభిషేక కార్యక్రమాలకు హాజరైన మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతు దేవాది దేవుడు మణికంఠ స్వామిని ఎంతగానో నమ్మిన మనం ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో మాలధారణ జరిపి అయ్యప్ప కొండకు వెళుతున్నామన్నారు. శ్రీకాళహస్తిలో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం జరగాలని ఎన్నో సంవత్సరాల కృషి నేడు ఫలించిందన్నారు. కమిటి సభ్యులు, ప్రజల సంకల్పం నెరవేరినవేళ అనందదాయకమన్నారు. ఇక్కడ ఆలయ నిర్మాణానికి ఎందరో ఆధ్యాత్మిక వాదులు తమ సహాయ సహకారాలు అందించారు. వారందరూ ధన్యులన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూజలు జరిపి తీర్థ ప్రసాదాలను అందించారు. కుంబాభిషేక పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు ఆయన సతీమణి బియ్యపు వాణి, శ్రీకాళహస్తీశ్వ రాలయ మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్‌కుమార్, మున్నారాయల్, సురేష్ మునికృష్ణరెడ్డి,పసల కృష్ణయ్య, రమేష్, ఆర్కాడు శంకర్, మొగరాల గణేష్, జయకృష్ణారెడ్డి, పఠాన్ ఫరీద్, జివికెరెడ్డి, గుణశేఖర్,నారాయణ, యుగంధర్,పసల బావాజి, యూకూబ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 7TH ADDITIONAL DISTRICT JUDGE:: MADANAPALLE
I.A.No. 148/2025,
CMA No. 04 of 2020
Petitioners / Appellants : Gadadesi Thiravalappa and others.
Respondents : Ravuri Brundamma and others.
R16-Enjeti Kusuma Kumari, W/o. Late Enjeti Sreenivasa Rao, Aged about 46 years, Hindu, Occ: Not Known to us. R17- Enjeti Vijaya Simha S/o. Late Enjeti Sreenivasa Rao, Aged about 23 years, Hindu, Occ: Not Known to us. R16 & R17 are R/a D.No.19-7-87, Rayala cheruvu Road, Near Railway Gate, 19th Ward, Tirupati
నోటీసు
పై అప్పీలులో ఐ.ఎ.నెం.148 ఆఫ్ 2025 అను పిటీషన్ Order XXI Rule 9 CPC ప్రకారం దాఖలు చేసి యున్నారు. పై పిటీషన్లు పేర్కొన్న రెస్పాండెంట్స్ 16 మరియు 17 వారికి నోటీసు జారీ చేయుటకు, గౌరవ న్యాయస్థానం వారి ఉత్తర్వుల మేరకు పత్రికలో ప్రచురణ ద్వారా ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున రెస్పాండెంట్స్ 16 మరియు 17 వారు పై గౌరవ న్యాయస్థానం ఎదుట 21-09-2026 తేదీన ఉ.10.30గం॥లకు స్వయంగా గాని, తమ తరఫు న్యాయవాది ద్వారా గానీ, లేదా తమ వివరాలను తెలియజేయు వ్యక్తి ద్వారా గాని హాజరై తమ అక్షేపణలు తెలియజేయవలసిందిగా ఇందు మూలముగా తెలియజేయడమైనది. అట్లు హాజరు కాని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
S.V.BHARATHWAAZ,
ADVOCATE, MADANAPALLE, PH:9440583579

IN THE COURT OF THE 7TH ADDITIONAL DISTRICT JUDGE:: MADANAPALLE
I.A.No. 149/2025,
CMA No. 04 of 2020
Petitioners / Appellants : Gadadesi Thiravalappa and others.
Respondents : Ravuri Brundamma and others.
R16-Enjeti Kusuma Kumari, W/o. Late Enjeti Sreenivasa Rao, Aged about 46 years, Hindu, Occ: Not Known to us. R17- Enjeti Vijaya Simha S/o. Late Enjeti Sreenivasa Rao, Aged about 23 years, Hindu, Occ: Not Known to us. R16 & R17 are R/a D.No.19-7-87, Rayala cheruvu Road, Near Railway Gate, 19th Ward, Tirupati
నోటీసు
పై అప్పీలులో ఐ.ఎ.నెం.149 ఆఫ్ 2025 అను పిటీషన్ను Order XXII Rule 4 CPC ప్రకారం మరణించిన ఎంజేటి శ్రీనివాసరావు (రెస్పాండెంట్ నెం.12)గారి చట్టబద్ద వారసులను రికార్డులోకి చేర్చుటకు దాఖలు చేసి యున్నారు. పై పిటీషన్లో పేర్కొన్న రెస్పాండెంట్స్ 16 మరియు 17 వారికి నోటీసు జారీ చేయుటకు, గౌరవ న్యాయస్థానం వారి ఉత్తర్వుల మేరకు పత్రికలో ప్రచురణ ద్వారా ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున రెస్పాండెంట్స్ 16 మరియు 17 వారు పై గౌరవ న్యాయస్థానం ఎదుట 21-09-2026 తేదీన ఉ.10.30గం॥లకు స్వయంగా గానీ, తమ తరఫు న్యాయవాది ద్వారా గానీ, లేదా తమ వివరాలను తెలియజేయు వ్యక్తి ద్వారా గాని హాజరై తమ అక్షేపణలు తెలియజేయవలసిందిగా ఇందు మూలముగా తెలియజేయడమైనది. అట్లు హాజరు కాని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
S.V.BHARATHWAAZ,
ADVOCATE, MADANAPALLE, PH:9440583579

29CTR 5:29CTR 5.qxd 8/28/2026 11:29 PM Page 1



# డ్రగ్స్ వద్దు... క్రీడలు ముద్దు

## -యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
## -తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్లు, తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడు

**తిరుపతి (క్రీడ),ఆగస్టు 28 ప్రభాతవార్త:**
యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచి, వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానం వైపు నడిపించాలనే లక్ష్యంతో తిరుపతిలో యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీని శాప్ చైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో ఎస్ వి యూనివర్సిటీ లోని తారకరామా గ్రౌండ్స్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. యువత క్రీడల వైపు అడుగులు వేయాలి. శాప్ చైర్మన్ మాట్లాడుతూ యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచి, క్రీడల వైపు నడిపించడమే






ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.డ్రగ్స్ ఫ్రీ ఏపీ లక్ష్యంతో తిరుపతిలో క్రీడాకారులు, విద్యార్థులు, యువతతో కలిసి ఈ భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసై జీవితాన్ని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని రవినాయుడు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే యువతకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. యువత క్రీడలను తమ జీవితంలో భాగంగా చేసుకుని రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా రాష్ట్రాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం, పోలీస్ శాఖ, క్రీడా శాఖతో పాటు ప్రజలందరూ సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. డ్రగ్స్ వద్దు... క్రీడలు ముద్దు అనే సందేశాన్ని ప్రతి యువకుడికి చేరేలా అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి పోటీలు ఊహించని రీతిలో విజయవంతమయ్యా యని, రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని రవినాయుడు గారు తెలిపారు.

**గంజాయిపై ఉక్కుపాదం: తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు:**

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లాలో ఇప్పటివరకు సుమారు 12 వేల గంజాయి రాపిడ్ టెస్టులు నిర్వహించగా, సుమారు 450 మందికి పాజిటివ్ వచ్చినట్లు వెల్లడించారు. వారిలో సుమారు 350 మంది ఇతర రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించినట్లు తెలిపారు.జిల్లాలో గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది, ఎక్కడికి తరలిస్తున్నారు అనే అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్, డాగ్ స్క్వాడ్లను వినియోగిస్తున్నట్లు చెప్పారు. గంజాయి ప్రధానంగా జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల నుంచి వస్తున్నట్లు గుర్తించామని, రైళ్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన సందర్భాల్లో పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు చేపడుతున్నామని ఎస్పీ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలను 12 రకాల క్రీడల్లో, అండర్ 17, అండర్23 విభాగాల్లో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. శాప్ ఆధ్వర్యంలో తిరుపతికి వచ్చిన సుమారు 14,700 మంది క్రీడాకారులకు వసతి, భోజన సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. ప్రభుత్వ కళాశాలల నుంచి సుమారు 65శాతం మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని, సుమారు 80 శాతం మంది క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాలకు చెందినవారేనని తెలిపారు.అమరావతి ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన విజేతలకు మెరుగైన శిక్షణ అందించి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, సంతోషకరమైన వాతావరణంలో అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. అండర్17, అండర్23 విభాగాల్లో ప్రతిభ కనబరుస్తున్న యువ క్రీడాకారులే భవిష్యత్తులో దేశానికి టార్చ్ బేరర్లుగా నిలవాలని ఆకాంక్షించారు.డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే సందేశంతోనే డ్రగ్స్ వద్దు.. క్రీడలు ముద్దు అనే నినాదంతో ఈ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ర్యాలీ ముగింపు సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన యాంటీ డ్రగ్స్ ఫ్లాష్‌మాబ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, యువత క్రీడలు, విద్య వైపు అడుగులు వేయాలనే సందేశాన్ని విద్యార్థులు తమ ప్రదర్శన ద్వారా చాటిచెప్పారు.అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ క్రీడాకారులు, విద్యార్థులు, యువతతో యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో శాప్ ఎండీ శ్రీమతి ఎస్. భరణి, ఐఎఫ్ఎస్, పద్మావతి మహిళా యూనివర్సిటీ విద్యార్థులు, ఎన్సీసీ సిబ్బంది, క్రీడాకారులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రతికూలీకి ఉపాధి కల్పించడమే లక్ష్యం : ఎంపీడీఓ



**పెద్దపంజాణి ఆగస్టు28 ప్రభాతవార్త:**
మండలంలోని ప్రతికూలీకి, ప్రతి కుటుంబానికి వి.బి.జీ రాంజీ పథకంలో వేతన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎంపీడీఓ బాలాజీ పేర్కొన్నారు.శుక్రవారం కోగిలేరు, రాయలపేట, వీరప్పల్లి పంచాయతీల్లో జరుగుతున్న వి.బీ.జీ రాంజీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉన్నాయని ఉపాధికూలీలు వి.బీ.జీ రాంజీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రోజుకు కూలీగా రూ 312 రూపాయలు చెల్లించడం జరుగుతుందన్నారు.ప్రతి కుటుంబానికి 125రోజులు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.ఉపాధిపనులు చేస్తున్న కూలీలకు ఎంపీటీసీ సుబ్రమణ్యం మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు సత్యనారయణ,ఎస్ఏలు భార్గవి, చందు, జయప్రద ఎంపీటీసీ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## అక్కూర్తి ఆలయంలో పౌర్ణమి పూజలు

**శ్రీకాళహస్తి రూరల్,ఆగస్టు 28 ప్రభాతవార్త:**
మండలం అక్కూర్తి గ్రామానికి సమీపంలో చెరువుకట్టపై వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న మూటాలమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. రాఖీ పండగ సందర్భంగా వచ్చిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ రాఖీని కట్టారు. తమ సేవాభావాన్ని ప్రేమ తత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఉదయం గోపూజలతో కార్యక్రమాలను ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, అలంకారాలు జరిపారు.ఈ సందర్భంగా రామకృష్ణయ్య, సిరి గోపాలయ్య యాదవ్‌లు ఉభయదారులకు భక్తులకు మధ్యాహ్నం సహాపంప్తి భోజనాలు ఏర్పాటు చేసారు. ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా పట్టణం నుంచి కూడా విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కోపాన్ని తగ్గించుకుందాం: రేహాన్



**శ్రీకాళహస్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
మనలోని కోపాన్ని తగ్గించుకొని కుటుంబంలో సంతోషాన్ని పంచుదామని దానితో కుటుంబంతో సన్నిహిత సంబంధాలతో పాటు ప్రశాంతత నెలకొంటుందని హాఫిజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా సూచనలు చేస్తూ నేడు సమాజంలో మనిషి ప్రవర్తన బయట అందరితో సఖ్యతగా సంతోషంగా ఉంటామని అయితే ఇ ంటిలో అడుగుపెడు తూనే చిర్రుబుర్రులాడుతుంటామని దానితో అందరికి దూరమౌతామని వివరించారు. మన ప్రవక్త మహమ్మద్ సొల్లె అలా సొల్లం బయట ఎన్ని సమస్యలతో ఇంటికి వచ్చినా ఇంటిలో అడుగుపెడుతూనే 'సలాం' చేస్తూ ప్రవేశిస్తారన్నారు. అంతేకాకుండా ఇంటిలోని సతీమణితో పాటు అందరితో కలగొలుపుగా ఉండేవారని ఆయన జీవిత చరిత్ర చదితే తెలుస్తుందన్నారు. మనం మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను జరుపుకోవటం కాదు. అందుకు ప్రతి ఒక్కరు గురువును ఆశ్రయించాలని,ప్రవక్త జీవితాన్ని అధ్యయనం చేయాలని రేహాన్ సూచించారు.

## అయ్యప్పస్వామి ఆలయ కుంబాభిషేకం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 28 ప్రభాతవార్త:**



పట్టణానికి సమీపంలోని నందిహిల్స్‌లో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయ కుంబాభిషేకం శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. మూడు రోజుల పాటు ఇక్కడి ఆలయంలో ప్రత్యేక హోమాలు,పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను శబరిమల అయ్యప్ప తత్వమసి సేవా సమితి సారథ్యంలో నిర్వహించిన ధార్మిక కార్యక్రమాలు ముఖ్యఅతిథులుగా శబరిమల పందలర ఆజవంశస్తులు సురేష్ వర్మ, శబరిమల మాజీ మేల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరం నంబూద్రిలు హాజరయ్యారు. మూడు రోజులుగా జరుగుతున్న కార్యక్రమాల్లో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆలయ ఆవరణలో శాస్త్రోక్తంగా హోమాలు ఏర్పాటు చేసారు.జలాధివాసంలోని అయ్యప్పస్వామి విగ్రహాన్ని గురువారం రాత్రి భక్తుల దర్శనార్థం పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో ఊరేగించారు. శుక్రవారం ఉదయం నుంచి ఆలయ ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది. సుమారు అర్థకిలో మీటర్ వరకు మామిడి తోరణాలతో అరటి చెట్లతో ముస్తాబు చేసారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగాతీర్చి దిద్దారు. నిర్ణయించిన మూహూర్తం మేరకు మూడు రోజుల పాటు ఏర్పాటు చేసిన కలశోద్వాసన గావించి ఆ నీటిలో ఆలయం పైభాగంలో ఏర్పాటు చేసిన కలశాలపై అభిషేకించారు. తరువాత మూల విరాట్టుకు ప్రత్యేకాభిషేకాలు, నిర్వహించి భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలతో శ్రీకాళహస్తిలో మొదటి అయ్యప్ప దేవాలయం వెలసింది. అయ్యప్ప భక్తులు వడలుమరచి భజనలు చేస్తుండగా ఆలయ ఆవరణ ఆధ్యాత్మిక చింతనతో మార్మోగింది.పట్టణం నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## శ్రీకాళహస్తికి 30న సిఎం రాక...
### ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న జిల్లా అధికారులు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు శ్రీకాళహస్తికి వస్తున్నారు. ముఖ్యమంత్రి రాకసందర్భంగా ముందస్తు ఏర్పాట్లను జిల్లా అధికారులు శుక్రవారరం పర్యవేక్షించారు. సిఎం రాక సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లను చేపట్టాలని అధికారులు పరుగులు తీసారు. శ్రీకాళహస్తిలోని స్కిట్ కళాశాల ఆవరణలోని హెలిపాడ్‌తో పాటు చెన్నై-నాయుడుపేట బైపాస్‌లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రి ఆవరణలోని హెలిపాడ్‌ను విస్తృతంగా పరిశీలించారు. పర్యటన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడుతో కలిసి శుక్రవారం అడ్వాన్స్డ్ సెక్యూరిటీ లైజన్ సమీక్ష నిర్వహించారు.

**అధికారులతో సమన్వయంతో పని చేయాలి:**

శ్రీకాళహస్తిలోని ఓ వివాహ వేడుకలకు వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు సంబంధించి అధికారులు,అన్నిశాఖల వారు సమన్వయం తో పని చేయాలని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ నిర్వహించిన సమన్వయ సమావేశంలో సూచించారు.ఈ నెల 30న ఉదయం 11గంటలకు హెలికాప్టర్‌లో వస్తారని వివరించారు. పర్యటన విజయవంతమయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 30న శ్రీకాళహస్తిలోని సీసీఎన్ కన్వెన్షన్ హాల్‌లో దివంగత నేత మాజీ శాప్ చైర్మెన్ పిఆర్ మోహన్ కుమార్తె వివాహ వేడుకకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమీక్షలో శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాశ్ రెడ్డి, అడిషనల్ ఎస్పీలు రామకృష్ణ, శ్రీనివాసరావు, డీఎం అండ్ హెచ్‌ఓ బాలకృష్ణ నాయక్, ఆర్ అండ్ బీ ఎస్ఈ రాజా నాయక్, జిల్లా రవాణా అధికారి మురళీ మోహన్, తొట్టంబేడు తహశీల్దార్ భారతి, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## పంట కాలువలు మాయం...
### ఫెన్సింగ్ వేసి ప్లాట్లుగా విక్రయం

**తొట్టంబేడు, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
మండలంలో ప్రభుత్వ భూములను విచ్చల విడిగా ఆక్రమించుకుంటున్నారు. చెరువులను తవ్వేస్తున్నారు. చెరువు కట్టలను చదును చేసి ఆక్రమణ దారులు రియల్ ఎస్టేట్ ప్లాట్లువేసి అమ్ముకుంటున్నారు. పట్టించుకునే దిక్కులేదు. కాలువలు కనుమరుగౌతున్నా ఇరిగేషన్ శాఖాధికారుల్లో చలనం లేదు. రెవెన్యూ శాఖ మాకు ఫిర్యాదు అందలేదంటారు. ఫిర్యాదు చేస్తే పరిశీలిస్తామంటూ దాటవేస్తారు.

**రామచంద్రాపురం పంట కాలువ మాయం:**



తొట్టంబేడు మండలంలో సాగునీటికి జీవనాధారమైన పంట కాలవ కబ్జాకు గురైందని దిగువన ఉన్న రైతులు వాపోతున్నారు.. రామచంద్రపురం చెరువు నుంచి వందల ఎకరాలకు నీరు అందించే ప్రధాన కాలవను కొందరు రియల్ ఎస్టేట్ నాయకులు కబ్జా చేసి అక్రమ వెంచర్‌గా మార్చేశారు. ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా ఉన్న కాలవను పూడ్చివేసి ప్లాట్లు వేసి అమ్మకానికి పెట్టినా, అధికారులు నిమ్మకు నీంరెత్తినట్లు వ్యవహారించటం అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ రికార్డుల ప్రకారం రామచంద్రపురం పంట కాలవ సర్వే నెంబర్లు 66, 69. సర్వే నెం.66లో 1 ఎకరా 18 సెంట్లు, సర్వే నెం.69లో 50 సెంట్ల కాలవ భూమిగా నమోదై ఉంది. క్షేత్రస్థాయిలో ఆ కాలవ పూర్తిగా కనుమరుగైంది. దాని స్థానంలో ఇనుప ఫెన్సింగ్, ఎర్ర మట్టితో చదును చేసిన ప్లాట్లు దర్శనమిస్తున్నాయి. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముందుగా కాలువకు ఇరువైపులా ఉన్న భూములను కొనుగోలు చేశారని. ఆ తర్వాత మధ్యలో ఉన్న పంట కాలవను జేసీబీలతో పూడ్చివేశారు. చుట్టూ ఫెన్సింగ్ వేసి, లేఅవుట్ గా మార్చి, సెంట్లు, గజాల వారీగా విభజించి విక్రయానికి సిద్ధం చేశారు. ఈ తతంగం అంతా పగటిపూటే జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు.
ఈ విషయంపై రైతులు పలుమార్లు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. ఇరిగేషన్ అధికారులు అది రెవెన్యూ శాఖ పరిధి అని, రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ శాఖ చూడాలి అని ఒకరిపై ఒకరు నెపం వేస్తూ కాలయాపన చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిని ఇంత బహిరంగంగా కబ్జా చేయడం అధికారుల సహకారం లేకుండా జరిగిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి, రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖలతో సంయుక్త విచారణ జరిపించాలని, డ్రోన్ సర్వేతో కాలవ హద్దులను గుర్తించి, ఆక్రమణలను తొలగించి, కాలవను పునరుద్ధ రించాలని, కబ్జాదారులతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహారించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి విద్య, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ అనుమతుల మేరకు తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్-2026లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి ఆగస్టు 29న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఈడబ్ల్యుఎస్ కేటగిరీలో కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో ఎస్వీయూ రీజియన్‌కు 2 సీట్లు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో ఎస్వీయూ రీజియన్‌కు 1 సీటు, బయోమెడికల్ ఇంజినీరింగ్‌లో ఏయూ రీజియన్‌కు 3 సీట్లు, మరో బ్రాంచ్‌లో ఏయూ రీజియన్‌కు 3సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు.స్పాట్ అడ్మిషన్లు ఆగస్టు 29, 2026 (శనివారం) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు ధ్రువీకరణ కోసం అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక్కో సర్టిఫికెట్‌కు ఒక సెట్ జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని సూచించారు. ధ్రువీకరణ అనంతరం ఒరిజినల్ సర్టిఫికెట్లను అదే రోజు తిరిగి అందజేస్తామని తెలిపారు. పాలీసెట్-2026కు అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్, తిరుపతిని సంప్రదించాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు కోరారు.

# విద్యార్థుల ప్రతిభకు పదును
## -భవిష్యత్ విజయాలకు బాటలు వేయాలి




**తిరుపతి విద్య, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను చిన్న వయస్సులోనే గుర్తించి, వారికి తగిన అవకాశాలు కల్పించాలని అపూస్మా రాష్ట్ర అధ్యక్షులు తులసీ విష్ణు ప్రసాద్ అన్నారు. తిరుపతిలోని విశ్వం ప్రతిభా పాఠశాలలో అపూస్మా ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సమావేశం నిర్వహించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు, తార్కిక ఆలోచన, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం, నూతన విద్యా విధానాలకు అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఈఅభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఐదవ అపూస్మా ప్రతిభా పరీక్ష, విశ్వం విద్యా సాంకేతిక సంస్థ-అపూస్మా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్పెల్‌బి ప్రతిభా పరీక్షకు సంబంధించిన కరపత్రాలను అపూస్మా రాష్ట్ర అధ్యక్షులు తులసీ విష్ణు ప్రసాద్, అపూస్మా రాయలసీమ ప్రాంత అధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల చైర్మన్ డా. ఎన్. విశ్వనాథ్ రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ, ప్రతిభా పరీక్షల ద్వారా విద్యార్థుల విద్యా సామర్థ్యం, తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యం, సృజనాత్మకతను అంచనా వేయడంతో పాటు వారిలో పోటీ స్ఫూర్తిని పెంపొందించవచ్చన్నారు. ప్రతి పాఠశాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులను ఈ పరీక్షల్లో పాల్గొనేలా చేసి, వారి ప్రతిభను చిన్న వయస్సులోనే గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో అపూస్మా రాష్ట్ర నాయకులు కే.ఎస్. వాసు, డా. టి. వెంకటేశ్వర్లు, బి. రవీంద్ర రెడ్డి, ఓబుల వెంకటరమణ రెడ్డి, ఎస్.ఎం. భాషా, టి. రామకృష్ణ రెడ్డి, జయరామి రెడ్డి, సురేంద్ర రెడ్డి, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## 20 ఏళ్లుగా దయనీయ స్థితిలోఉర్దూ పాఠశాల




**శ్రీకాళహస్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
విద్యార్థులు లేరు, ఉపాధ్యాయులు రారు, కానీ పాఠశాల మాత్రం 20 ఏళ్లుగా నడుస్తోంది! ఇది శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మ గుడి వీధిలోని ఉర్దూ పాఠశాల పరిస్థితి.ప్రభుత్వ లెక్కల్లో ఉర్దూ మీడియం పాఠశాలగా ఉన్న ఈ పాఠశాలలో ఉర్దూ బోధించే ఉపాధ్యాయురాలు రిటైర్ అయి చాలా సంవత్సరాలు అయ్యింది. అప్పటి నుంచి ఉర్దూ టీచర్ పోస్టు ఖాళీగానే ఉంది. ప్రభుత్వం భర్తీ చేయలేదు, డిప్యూటేషన్‌పై కూడా నియమించలేదు.

ఈ పాఠశాలలో ప్రస్తుతం ఐదు మంది విద్యార్థులే. ఉన్న వారికి సరైన విద్య అందడం లేదు. ఉర్దూ మీడియం అని చెప్పి అడ్మిషన్లు తీసు కుంటున్నా, ఉర్దూ పాఠాలు చెప్పేవారే లేరు. ఇక్కడ పనిచేస్తున్న ఒకే ఒక ఉపాధ్యాయుడు ఆయన ఎప్పుడు వస్తారో ఆయనకే తెలియదు అలాంటి దుస్థితిలో పాఠశాల నడుస్తుంది. ప్రభుత్వం ఇలాంటి పాఠశాలలపై దృష్టి సారించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక్కడ తరగతులు నిర్వహించాల్సి న ఉపాధ్యాయుడు పాఠశాలకు సరిగ్గా రావడం లేదని చెబుతున్నారు. ఇక వేళ వచ్చినా ఆలస్యంగా రావడం, కొన్ని రోజులు అసలు హాజరు కాకపోవడం పరిపాటిగా మారిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. దీంతో పాఠశాల నిర్వహణ మొత్తం ఆయా పైనే ఆధారపడింది. పిల్లలను పాఠశాలలో ఉంచడం, గేటు తీయడం, మధ్యాహ్న భోజనం పెట్టడం వరకు ఆయానే చూసుకుంటున్నారు. 20 ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకుకే దిక్కులేదు. ఉర్దూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఖాళీగా ఉన్న ఉర్దూ ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. సిబ్బంది కొరతపై దృష్టి సారించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి, ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని, లేకుంటే ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పూర్తిగా పోతుందని హెచ్చరిస్తున్నారు. ముత్యాలమ్మ ఉర్దు పాఠశాలను సమీపంలోని మరో ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేసి, పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కోరుతున్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు...
### మాజీమంత్రి రోజా పరామర్శ

**విజయపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



మండలంలోని బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి రోజా శుక్రవారం పరామర్శించారు. ఇందులో భాగంగా శ్రీహరిపురం గ్రామంలో వైసీపీ పార్టీ నాయకుడు తులసి తండ్రి అనారోగ్యంతో ఉన్నాడని తెలుసుకుని స్వయంగా ఇంటికి వెళ్లి ఆయనని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలోని పాత ఆర్కాడు గ్రామానికి చెందిన వైసీపీ కార్యదర్శి మమత మామ సి.శివరాజు ఇటీవల మృతి చెందారు. రోజా వారి ఇంటికి వెళ్లి శివరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమెతో పాటు పార్టీ నాయకులు శివరాజు, శేఖర్‌రాజు, గుణశేఖర్‌రెడ్డి, మంజు బాలాజీ, ప్రసన్నకుమార్, రమేష్‌రెడ్డి, గోపినాథ్, ఎం.పరందాము యాదవ్, నాగేష్, కృష్ణయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే శ్రీహరిపురంలో హార్ట్ ఆపరేషన్ చేసుకుని విశ్రాంతి తీసుకుంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎరుకలయ్యను కూడా మాజీమంత్రి రోజా పరామర్శించారు.

## బాలుకు శిక్షణ ధ్రువీకరణ పత్రం

**తొట్టంబేడు, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



దిగువ సాంబయ్యపాళెం ఫౌండేషన్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కయ్యూరు బాలసుబ్రమణ్యం ఫిన్లాండ్ టుర్కు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ్రత్రూ జాయ్ అండ్ ప్లే శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. జూన్ 1216 మరియు ఆగస్టు 1726 తేదీలలో జరిగిన ఈ శిక్షణ పూర్తి చేసినందుకు ఆయనకు ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ పాఠశాల విద్యా కమిషనర్, టుర్కు విశ్వవిద్యాలయ ప్రతినిధులు సువి పువొలక్కా, సారీ ఐసోక్యోటో సింజోయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పాఠ్య,నోటు పుస్తకాల పంపిణీ



**తిరుపతి విద్య, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో విద్యా కానుక కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు శుక్రవారం ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. భువనేశ్వరి విద్యార్థినులకు పుస్తకాలను అందజేశారు. ఆమె మాట్లాడుతూ, విద్యార్థినులు అకడమిక్ పాఠ్యపుస్తకాలను పక్కా ప్రణాళికతో అధ్యయనం చేసి వివిధ ప్రవేశ పరీక్షల్లో రాణించాలని సూచించారు. ఉచిత పుస్తకాల పంపిణీతో విద్యార్థినుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడంతో పాటు, అందరికీ సమాన విద్యా వనరులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.పుస్తకాలు కొనుగోలు చేయలేక చదువులో వెనుకబడే పరిస్థితి ఉండదని, క్రమశిక్షణతో కూడిన అధ్యయనం ద్వారా విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. త్వరలో నీట్, జేఈఈ స్టడీ మెటీరియల్‌ను కూడా అందజేసి విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు సహకరిస్తామని తెలిపారు.విద్యార్థినులకు సకాలంలో ఉచిత పుస్తకాలు అందించిన తితిదే ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, కార్యనిర్వహణాధికారి ముద్దాడ రవిచంద్ర, సంయుక్త కార్యనిర్వహణాధికారి డా. ఏ. శరత్, విద్యా ఆరోగ్య సంయుక్త కార్యనిర్వహణాధికారి ప్రభల గోపీనాథ్, విద్యాధికారి డి. ఫణికుమార్ నాయుడు, విద్యా కమిటీ సభ్యులు, తితిదే విద్యా శాఖకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపకులు జయమ్మ, విజయ, మునేంద్ర, రాజేంద్ర, హరికృష్ణ, సుజాత, జానకిరామిరెడ్డి, తులసి తదితరులు, విద్యార్థినులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## లారీని కారు ఢీకొన్న...కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు



**రేణిగుంట, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
రోడ్డుపై నిలిపి ఉంచిన లారీని కారు ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి చెందిన కేసులో నిందితుడికి ఆరు నెలల సాధారణ కారాగార శిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ తిరుపతి న్యాయస్థానం శుక్రవారం తీర్పు వెలువరించింది. రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు వివరాల ప్రకారం.. 2019 జూన్ 7న శ్రీకాళహస్తి-రేణిగుంట ప్రధాన రహదారిపై నిలిపి ఉంచిన లారీని కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనపై రేణిగుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు.ఈ కేసును తిరుపతిలోని ప్రథమ అదనపు ప్రథమ శ్రేణి న్యాయ మేజిస్ట్రేట్ న్యాయస్థానం విచారించింది. విచారణ సందర్భంగా న్యాయస్థానం ప్రాసిక్యూషన్ తరఫున సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించింది. నిందితుడు పనుమూరుకు చెందిన టి. దామోదరం (51) నేరానికి పాల్పడినట్లు నిర్ధారించింది.దీంతో నిందితుడిని దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం ఆరు నెలల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.3 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో చట్ట ప్రకారం అదనపు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పులో పేర్కొంది. అనంతరం నిందితుడిని జైలుకు తరలించారు.

## సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ



**శ్రీకాళహస్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
శ్రీకాళహస్తి పట్నంలోని సబ్ జైలును శ్రీకాళహస్తి జూనియర్ సివిల్ జడ్జ్ వెంకట నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు ఆయన సబ్ జైలు పరిసర ప్రాంతాలను,బాత్రూంలను, ముద్దాయిలు నివసిస్తున్న ప్రదేశాలను పరిశీలించారు. పరిశుభ్రతపై ఆరా తీశారు, అనంతరం ముద్దాయిలతో మాట్లాడి వారి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు, పరిశుభ్రత మరియు చట్టాలపై అవగాహన కల్పించి, వారికి ఏ సమస్య ఉన్న అర్జీ రూపంలో అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు

## సంస్కృత సౌరభానికి తిరుపతి వేదిక

**తిరుపతి విద్య, ఆగస్టు 28 ప్రభాతవార్త:**




సంస్కృత భాషా వైభవాన్ని చాటిచెప్పే సంస్కృత సప్తాహ మహోత్సవానికి తిరుపతి వేదిక కానుంది. ఆంధ్రప్రదేశ్ తెలుగు మరియు సంస్కృత అకాడమీ, కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 29న జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా సంస్కృత సప్తాహ వేడుకలు నిర్వహించనున్నారు.శనివారం ఉదయం 10 గంటలకు చెలికాని అన్నారావు భవన సభా ప్రాంగణంలో కార్యక్రమం ప్రారంభమవుతుంది. సంస్కృత, తెలుగు భాషా పండితులు, విశ్వవిద్యాలయ అధికారులు, సంస్కృ తాభిమానులు పాల్గొననున్నారు. గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఇదే వేదికపై తెలుగు భాషా దినోత్సవాన్ని కూడా నిర్వహించనున్నారు. పండితుల ప్రసంగాలు, విద్వాంసుల సన్మానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

## కునుకు తీసిన కారు డ్రైవర్... ఇరువురికి గాయాలు



**చంద్రగిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
నిద్రలేమితో కారు డ్రైవర్ కునుకు తీయగా ఇరువురు గాయాలపాలైన విచారకర దుర్ఘటన వెంకటంపేట వద్ద శుక్రవారం చోటు చేసుకున్నది. తిరుపతి నుండి చంద్రగిరి మీదుగా బైపాస్‌కు వెళుతుండగా వెంకటంపేట వద్ద అదుపు తప్పిన వాహనం రోడ్డు ప్రక్కన కాలినడకన వెళుతున్న దివ్య, మునికుమార్ (అక్క, తమ్ముడు)ను ఢీ కొని, పార్క్ చేసిన పలు వాహనాలను ధ్వంసం చేసుకుంటూ కొంత దూరం వెళ్ళి ఆగింది. ఈ ప్రమాదంలో దివ్య తీవ్ర గాయాలపాలవగా, మునికుమార్‌కు స్వల్పగాయా లయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు




**శ్రీకాళహస్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
పట్టణంలోని ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో శుక్రవారం రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని చిన్నారులచేత రాఖీలను బాలబాలికలచేత కట్టించారు.ఈ సందర్భంగా చిన్నారులు ఒకరికి ఒక్కరు రాఖీలు కట్టుకుని సోదరభావం ప్రేమానురాగాల ప్రాముఖ్యతను చాటిచెప్పుకున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణం సంతరించుకుంది.ఈ మేరకు పాఠశాల డైరక్టర్,ఎండి చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ అనేది కేవలం అన్నాచెల్లల పండుగ మాత్రమే కాదని సమాజంలో ప్రతిఒక్కరు రక్షగా నిలవాలనే సందేశాన్ని ఇస్తుందన్నారు.చిన్న వయస్సు నుంచే పిల్లలో భారతీయ సంస్కృతి,సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.చిన్నారులు ఎంతో ఉత్సాహంతో ఈ రాఖీ పండుగ జరుపుకున్నారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయునిఉపాధ్యాయులు పిఇటి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకెఎంఎస్ జిల్లా తొలి మహాసభ జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
సెప్టెంబర్ 6న సత్యవేడులో జరగనున్న ఆల్ ఇండియా కిసాన్ మజ్దూర్ సభ తిరుపతి జిల్లా ప్రథమ మహా సభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. వాగివేడు పంచాయతీ ఎల్లంపల్లి గ్రామంలో శుక్రవారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యలపై ఐక్యంగా పోరాడాల్సి న అవసరం ఉందన్నారు. మహాసభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. జాకీర్ మాట్లాడుతూ, మహాసభ విజయానికి ప్రజా సంఘాలు, యువత సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పి వెంకటరత్నం నాయకులు బత్తయ్య, చంగల్ రాయులు, లక్ష్మయ్య, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్యూ ఆర్ కోడింగ్ స్కానింగ్‌ను రద్దు చేయండి!
### -డిప్యూటీ తహశీల్దార్‌కు రేషన్ డీలర్లు వినతి



**చంద్రగిరి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
ప్రభుత్వం రేషన్ షాపుల్లో నూతనంగా ప్రవేశపెట్టిన క్యూ ఆర్ కోడింగ్ స్కానింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం రేషన్ డీలర్లు డిప్యూటీ తహశీల్దార్ దివాకర్‌కు వినతి పత్రం అందజేశారు. సెప్టెంబర్ నుండి బియ్యం బస్తాలపై క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ చేసి ఈ-పోస్‌లో నమోదు చేయాల్సి రావడం పనిభారం పెరుగుతుందని అన్నారు. మండలంలో పలువురు రేషన్ డీలర్లకు ఇప్పటికీ స్మార్ట్ ఫోన్‌లు లేవనీ, గంగుడుపల్లి, చిన్నరామాపురం, భీమవరం, కొండ్రెడ్డికండ్రిగ వంటి మారుమూల గ్రామాలలో సెల్ టవర్ సిగ్నెల్స్ అందడం లేదంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా స్టాక్ పాయింట్లలో జరుగుతున్న తూనికల తరుగు సమస్యపై ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో డీలర్లను మరింత బాధ్యులుగా చేసే ప్రమాదం వుందని ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు చక్రవర్తి రెడ్డి, కార్యదర్శి నారాయణ స్వామి, డీలర్లు పాల్గొన్నారు.

## రేణిగుంటలో మద్యం దుకాణాలు తొలగించాలి
### -సిపిఎం హరినాథ్ డిమాండ్



**రేణిగుంట, ఆగస్టు 28 (ప్రభాతవార్త):**
రేణిగుంట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలను తక్షణమే తొలగించి పట్టణ శివార్లకు తరలించాలని సిపిఎం రేణిగుంట ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ డిమాండ్ చేశారు. మద్యం దుకాణాల ఏర్పాటుతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. మద్యం దుకాణాలను తొలగించాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో నెల రోజులుగా దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తున్నా అధికారుల నుంచి స్పందన లేకపోవడం విచారకరమని హరినాథ్ అన్నారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎక్సైజ్ శాఖ ఎస్పీ, మండల తహసీల్దార్, రేణిగుంట అర్బన్ సీఐ, డీఎస్పీలకు స్థానిక మహిళలు, ప్రజల సంతకాలతో వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఇప్పటికే ప్రజా సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించడంతో పాటు మద్యం దుకాణాల వద్ద ధర్నాలు, పాంచాలినగర్‌లో తొమ్మిది రోజులపాటు వీధి నిరసనలు చేపట్టినట్లు ఆయన వివరించారు. శ్రీ గంగమ్మ జాతర నేపథ్యంలో ఆందోళనలను తాత్కాలికంగా విరమించామని, ప్రస్తుతం రెండో దశలో వీధి నిరసన దీక్షలు చేపట్టేందుకు ఐద్వా సిద్ధమైందని తెలిపారు.

### నిరసనలకు అనుమతి ఇవ్వకపోవడం దారుణం:

వీధి నిరసన దీక్షలకు అనుమతి కోరుతూ రేణిగుంట డీఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించినప్పటికీ అనుమతి ఇవ్వకపోవడం దారుణమని హరినాథ్ విమర్శించారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా పోరాడేందుకు అనుమతి ఇవ్వని అధికారులు. రేణిగుంటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాల పంపిణీకి ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. మద్యం దుకాణాల తరలింపు కోసం ఐద్వా మహిళా సంఘం చేపట్టే ప్రతి ప్రజా పోరాటానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి ప్రజలు, మహిళల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని మద్యం దుకాణాలను పట్టణానికి వెలుపలికి తరలించాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కొండ్రెడ్డి హరినాథ్ కోరారు.

## ఓటర్ జాబితా సవరణపై 30న సమావేశం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త:**



శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 26 ప్రభుత్వ సెలవు ఆయినందున విచారణ నిర్వహించవలసి ఉండగా, వాయిదా పడిన విషయం తెలిసిందే. వారి పోలింగ్ కేంద్రములు నెం. 73, 74, 75 మరియు 76 కు సంబంధించి ఓటర్ల విచారణను ఈ నెల 30 ఆదివారం నందు నిర్వహించనున్నట్లు శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనర్ బి.వి కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం నాడు పోలింగ్ స్టేషన్ నెం. 73, 74, 75 76 సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లందరూ శ్రీకాళహస్తి పురపాలక సంఘ కార్యాలయం నందు విచారణకు హాజరు కావాల్సిందిగా కమిషనర్ బి.వి.కృష్ణా రెడ్డి కోరారు.